# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 17-03-2024 | సంపుటి: 17 | సంచిక: 07 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

వందరోజుల పాలనపై సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి16: 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు మిగతా 2లో..

## ప్రసారభారతి చైర్మన్‌గా నవనీత్ కుమార్



న్యూఢిల్లీ,మార్చి16: గత నాలుగేళ్లుగా ఖాళీగా ఉన్న ప్రసార భారతి ఛైర్మన్ పదవికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి నవనీత్ కుమార్ సెహగల్ నియామకమయ్యారు. ఈ పదవిలో అంతకు ముందున్న ఎ. సూర్యప్రకాష్‌కు 70 ఏళ్లు రావడంతో ఆయన పదవీకాలం 2020 ఫిబ్రవరితో మిగతా 2లో..

# మోగిన ఎన్నికల నగారా..




సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మార్చి 16న మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మొత్తం దేశ వ్యాప్తంగా 7 ఫేస్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. రెండవ దశలో రాజస్థాన్, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ తోపాటు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు కేంద్ర ఎన్నికల కమిషనర్. నామినేషన్ ల వివరాలను వెల్లడించారు. ఈ 2వ ఫేస్ లో జమ్ము-కాశ్మీర్ లో కూడా ఎన్నికలు జరగనున్నాయి.

- దేశంలో మోగిన ఎన్నికల నగారా
- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉపఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండోదశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడోదశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగోదశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదోదశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97కోట్ల మంది ఓటర్లు

న్యూఢిల్లీ,మార్చి16: దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏదుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల మిగతా 2లో..

## ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు

- భద్రతదృష్ట్యా కొన్నిచోట్ల డ్రోన్లతో నిఘా
- 10.5లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 85ఏళ్లు పైబడిన ఓటర్లు ఇంటివద్దనే ఓటేసే ఛాన్స్
- లోక్‌సభ ఎన్నికల తరవాతే కాశ్మీర్ ఎన్నికలు
- ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదన్న ఇసి

న్యూఢిల్లీ,మార్చి16: ఈసారి ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చూస్తామని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ఈ క్రమంలో మూడేళ్లకు పైగా ఒకే చోట ఉన్న పోస్టులను మార్చాలని జిల్లా మెజిస్ట్రేట్‌కు కఠిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా కూడా ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. గత కొన్ని ఎన్నికల్లో కోర్టు మిగతా 2లో..

## అరుణ్ గోయల్ రాజీనామా నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం

### ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

న్యూఢిల్లీ,మార్చి16: లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటనకు కొన్ని రోజుల ముందు ఎన్నికల సంఘం నుంచి వైదొలగాలని మాజీ ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తున్నట్లు ప్రధాన ఎన్నికల మిగతా స్టేట్ రౌండప్ లో

## తెలంగాణలో ఒకే విడతలో పార్లమెంట్ ఎన్నికలు

### మే 13న పార్లమెంట్‌తో పాటు కంటోన్‌మెంట్ ఉపఎన్నిక

న్యూఢిల్లీ,మార్చి16: తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మిగతా స్టేట్ రౌండప్ లో

## ఢిల్లీ ఎపిభవన్ విభజనపూర్తి

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ

### విభజనను అంగీకరించిన ఇరు రాష్ట్రాలు




న్యూఢిల్లీ,మార్చి16: దేశరాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పంచాయతీ వీడింది. ఏపీ భవన్ విభజనపై రెండు రాష్ట్రాలు అధికారికంగా అంగీకర ముద్రను వేశాయి. ఏపీ భవన్ విభజన పై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలపడంతో లైన్ క్లియర్ అయ్యింది. దీంతో కేంద్ర హోం శాఖ అధికారంగా ఉత్తరువులు జారీ చేసింది. ఏపీ భవన్ లో తెలంగాణకు 8 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు శబరి బ్లాక్ 3 ఎకరాలు, మిగతా 2లో..

## పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కేసీఆర్

### ఇప్పుడు కాంగ్రెస్ వంతువచ్చింది

### మరోమారు గెలుపు బిజెపిదే

- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలుచేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ



నాగర్‌కర్నూల్,మార్చి16: కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ మిగతా స్టేట్ రౌండప్ లో

## తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

- బిఎస్పీకి రాజీనామాచేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్
- కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
- వెనువెంటనే బిఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ
- ఈడీని అడ్డంపెట్టుకొని కవిత అక్రమ అరెస్ట్
- బిజెపివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- అరెస్ట్‌ను ఖండించిన ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,మార్చి16: తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మిగతా 2లో..

## 17 శాతం ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ పెంపు

న్యూఢిల్లీ,మార్చి16: సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం దేశీయ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఉద్యోగులకు భారీ శుభవార్త చెప్పింది.ఉద్యోగుల 17 శాతం వేతన సవరణ పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ బీమా రంగ సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. %ూ×జ% ఉద్యోగుల 17 శాతం వేతన పెంపు ప్రతిపాదనను అమలు చేయడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల మిగతా 2లో..

## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు కస్టడీ

### పదిరోజుల కస్టడీకోరిన ఈడీ అధికారులు

- వారంరోజుల ఈడీ కస్టడీకి అనుమతి
- రౌస్ అవెన్యూ కోర్టు ముందుకు కవిత
- ఈడీ కార్యాలయంలోనే వైద్య పరీక్షలు
- లిక్కర్ కేసు ఓ కట్టుకథ అన్న కవిత
- న్యాయపరంగా పోరాడుతామని వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి16: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరు చాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. మిగతా స్టేట్ రౌండప్ లో

## లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్

### భరత్ అనిల్, పిఆర్వోలకు ఇడి నోటీసులు

న్యూఢిల్లీ,మార్చి16: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి! శుక్రవారం నాడు సోదాలు అని చెప్పి ఈడీ, ఐటీ రంగంలోకి దిగడం.. మిగతా స్టేట్ రౌండప్ లో




# సంపాదకీయం

## విపక్షాల ఐక్యత ఓ ఎండమావి !

పార్లమెంట్ ఎన్నికల నగరా మోగిన వేళ దేశంలో బిజెపికి ధీటుగా..ప్రజలకు భరోసా కల్పించేలా విపక్షాలు ముందుకు రావడంలో విఫలం అయ్యాయనే చెప్పాలి. ప్రధాన సమస్యలపై తమ వాగ్దానాలను విపక్షాలు చెప్పలేకపోతున్నాయి. దీంతో దేశంలో మోడీ మరింత బలోపేతం అవుతున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ స్వలాభం కోసం ఆయా రాష్ట్రాలకు పరిమితం అయ్యాయి. బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో గత పదేళ్లుగా కాంగ్రెస్ బోర్లా పడింది. అందుకే దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయం సృష్టించడంలో ప్రాంతీయ పార్టీలు విఫలం అవుతూ వస్తున్నాయి. కాంగ్రెస్‌తో కలసి వెళ్లాలని కొందరు..కాంగ్రెస్ లేకుండా వెళ్లాలని మరికొందరు వాదులాడుకుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలన్నీ కూడా ఇండియా కూటమి ఏర్పాటు చేసినా పెద్దగా ప్రభావం కానరావడం లేదు. రానున్న రోజుల్లో తామంతా కలసికట్టుగా సాగుతామని కాంగ్రెస్ భావిస్తున్నా ఢిల్లీ, పంజాబ్ బెంగాల్,యూపి లాంటి రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలదే పట్టగా ఉంది. కాంగ్రెస్ సీట్ల సర్దుబాట్ల సమయంలోనే పిల్లిమొగ్గలు వేయాల్సిన దుస్థితి తెచ్చుకుంది. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలస ఇపోరాడేందుకు సిద్దంగా లేవు. బెంగాల్లో మమతా బెనర్జీ తీరే ఇందుకు నిదర్శనంగా చూడాలి. మోడీ పాలనకు సమాధి కట్టాలని కాంగ్రెస్ భావిస్తే తాను మాత్రం దేశ నిర్మాణంలో ముందుకు సాగుతున్నానని మోడీ ప్రజలకు చెబుతున్నారు. అయితే అందుకు తగ్గట్లుగా కాంగ్రెస్ కార్యాచరణ లేకుండా పోయింది. ప్రజలకు చేరువయ్యేలా విపక్షాలు ప్రయత్నాలు చేయడం లేదు. ఇకపోతే వరుసగా వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షాలు మోదీని ఎదుర్కొనే విషయంలో వెనక్కి తగ్గాయనే భావించాలి. మునుపటి దూకుడును ప్రదర్శించడం లేదు. ఇడి,ఐటి దాడుల తరవాత ఒక్కో పార్టీ నైజమేమిటో..వాటి గుణగణాలేంటో తెలుస్తోంది. అన్ని పార్టీలు అవినీతి మరకలను అంటించుకున్నవే. ఏ ఒక్కటి కూడా బురదపడకుండా ఉన్న పార్టీ కాదని తేలిపోయింది. ఇదే ఇప్పుడు మోడీ బలంగా మారింది. అందుకే ఇడి కేసులపై ఎదురుదాడికి దిగుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవిత ఇడిపై ఎదురుదాడికి దిగడం..నన్ను బెదిరిస్తోంది అనడం.. ఆడవాళ్లను ఇంటికే వచ్చి విచారించాలని అనడం చూస్తుంటే..సుద్దపూస మాటలను ఎవరు కూడా నమ్మరని గుర్తించాలి. తప్పులు చేసిన వారు ఆడా మగా అయినా తప్పించుకోలేరు. తాజాగా కవిత అరెస్ట్ ద్వారా అయినా కేసుల నిగ్గు తేల్చాలి. గతంలో ఇందిరాగాంధీ, జయలలిత, శశికల లాంటి వారంతా విచారణలకు హాజరయ్యారు. తప్పులకు శిక్షలు అనుభవించారు. ఇప్పుడు కవిత కూడా కడిగిన ముత్యంలా వస్తే ప్రజలు ఆదరిస్తారు. వరుసగా ఆయా పార్టీల నేతలపై వస్తున్న కేసులన్నీ ఆయా పార్టీల్లో నేతల అవినీతి వ్యవహారాలను బయటపెడుతున్నాయి. దీంతో మోడీ సహజంగానే ఇలాంటి కేసుల ఆధారంగా ప్రాంతీయ పార్టీలను దునుమాడుతున్నారు. వాటిని మట్టుపెట్టే ప్రయత్నంలో ఉన్నారు. మరోవైపు తృణమూల్ ఎందుకనో కాంగ్రెస్‌తో దూరం పెంచుకుంటోంది. ఇప్పటికే కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేసిన బిజెపి ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడంపై ఎప్పుడో దృష్టిసారించింది. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు ప్రజా ప్రయోజనాలను కాపాడుకోవడానికైనా కలిసికట్టుగా వస్తాయన్న పట్టుదల కానరావడం లేదు. ఈ ఏడాది పార్లమెంటుతో పాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరుగ నున్నాయి. బిజెపిని ఎదుర్కోవడానికి వాటికి సమిష్టి పోరాటం అవసరం.ఇటీవలి ఫలితాల నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు పాఠాలు నేర్చుకోవాలి. గత పది సంవత్సరాల్లో తరచూ వస్తోన్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం చిన్న విషయం కాదు. మళ్లీ మళ్లీ బిజెపికి ఓటు ఎందుకులే అన్న నిరాసక్తత జనంలో రాకుండా బిజెపి చూసుకుంటోంది. ఓటింగ్‌కు వెళ్లాలి, బిజెపిని గెలిపించాలి అన్న ఒక రకమైన భావనను బిజెపి బలంగా ప్రచారం చేస్తోంది. కేవలం సామాజిక సమీకరణాలే కాకుండా,క్షేత్రస్థాయి నుంచి పనిచేసే బలమైన సంస్థాగత శక్తిని బిజెపి పటిష్టం చేసుకుంటూ పోతోంది. గోరంత అభివృద్ధిని కొండంతగా.. గోరంత పనులను కొండంతగా భూతద్దంలో చూపే ప్రయత్నాలు నిరంతరం సాగుతున్నాయి. బిజెపితో తమకేమి ఒరిగిందిలే అని సామాన్య ప్రజలు భావించకుండా నిరంతరాయంగా వారిని బిజెపి మూడ్‌లోకి తీసుకుని వచ్చే యత్నాలు సోషల్ మీడియా ద్వారా చేస్తూనే ఉన్నారు. ఈ మంత్రం తెలిసినందు వల్ల వారిని లబ్దిదారులుగా గుర్తించి నిరంతరాయంగా బిజెపి నేతలు వారిపైనే దృష్టి కేంద్రీకరించారు. అన్నిటికంటే ముఖ్యమైన విషయమేమిటంటే బిజెపిలో ఎలాంటి లుకలుకలు లేవు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కాదు, జాతీయ, రాష్ట్ర పార్టీలు కూడా కలిసికట్టుగా పనిచేసేలా చూసుకుంటున్నారు. అలాగే నరేంద్రమోడీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో సమర్థించేలా వాతావరణం సృష్టిస్తున్నారు. వ్యతిరేకత రాకుండా మసిపూసి మారేడుగాయ చేస్తున్నారు. అందుకే రాజకీయ క్రీడలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని మించిన వారు లేరని ఇటీవలి రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. నరేంద్రమోదీ, అమిత్‌షాలు ఎన్నికల వ్యూహంలో దిట్టలు. కనుక ప్రాంతీయ పార్టీలు ప్రజల మనసులు గెల్చుకుని కలసి కట్టుగా ముందుకు వెళతారన్న ఆశలు కానరావడం లేదు. తెలంగాణలో కూతురు కవిత ఇడి కేసులో ఇరుక్కోవడం ఇప్పుడు కెసిఆర్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీల కలయిక అన్నది ఎండమావి అని చెప్పక తప్పదు. అలాగే కాంగ్రెస్ కూడా పెద్దన్న తరహా పాత్ర పోషించడంలో విఫలం అవుతోంది. ఈ క్రమంలో మోడీని ఢీకొనే విషయంలో పలు పార్టీల్లో ఐక్యత కానరావడం లేదు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాలు ఐక్యతతో అధికారాన్ని సాధిస్తాయన్న భావన ప్రజల్లోనే కానరావడం లేదు.

## 17 శాతం ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ పెంపు

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగుల జీతాలు పెంచిన కొద్ది రోజులుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. 2022 ఆగష్టు 1వ తేదీ నుంచి ఈ వేతన పెంపు అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా %హా×జ%లో పనిచేస్తున్న 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. దీంతో పాటుగా మరికొన్నింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర లభించింది. 2010 ఏప్రిల్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన దాదాపు 24,000 మంది ఎల్ఐసీ ఉద్యోగుల నేషనల్ పెన్షన్ సిస్టమ్ కంట్రిబ్యూషన్‌ను చందాను 10 నుంచి 14 శాతానికి పెంచేందుకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు ప్రకటించింది. దీంతో పాటుగా పెన్షనర్లకు వన్ టైమ్ ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకూ కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో దాదాపు 30,000 మంది పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కుటుంబ పెన్షన్లను పెంచింది. ఇప్పటికే కేంద్రం 21,000 కంటే ఎక్కువ కుటుంబాలకు సహాయం చేసింది.గత కొన్నేళ్లుగా బ్యాంక్ ఉద్యోగులు కోరుతున్న జీతాలు పెంపు, వారానికి 5 రోజుల పని దినాల డిమాండ్ లను కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ డిమాండ్లకు సంబంధించి భారతీయ బ్యాంకుల సమాఖ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో బ్యాంకు ఉద్యోగుల వార్షిక వేతనం 17 శాతం పెరగనుంది. దీంతో పాటుగా ఇక మీదట వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయనున్నారు. 2022 నవంబర్ నుంచి జీతాల పెంపు అమల్లోకి రానుంది. వేతనాల పెంపుతో ప్రతి ఏడాది అదనంగా రూ. 8284 కోట్ల భారం పడనుంది. ఈ జీతాల పెంపు కారణంగా 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.




## తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస-బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.

బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్ద షాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఈ దుశ్చర్య కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయకారి ఒప్పందంలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈడీతో బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేయించిన ఈ అక్రమ అరెస్ట్ ను తమ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి ఈ రెండు దోపీడీ దొంగల పార్టీలకు రేపు జరగబోతున్న భారత పార్లమెంట్ ఎన్నికల్లో తిరగబడి ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశంలో మోడి పాలన నాటి నాజీల నియంతృత్వం కన్నా ఘోరంగా ఉందని మండిపడ్డారు. మొన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, నిన్న హేమంత్ సోరెన్, నేడు కల్వకుంట్ల కవిత, రేపు నువ్వో నేనో అన్నారు. అందుకే తెలంగాణ సమాజం, యావత్తు దేశం బీజేపీ-కాంగ్రెసులను తక్షణమే తిరస్కరించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# మోగిన ఎన్నికల నగారా..



మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు,

ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ దయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

## ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కేసులు తగ్గుముఖం పట్టాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. తప్పుడు వార్తలపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాదు గత ఎన్నికల్లో రూ.3400 కోట్ల నగదు స్వాధీనం చేస్తున్నామని, ఇది 837 శాతం ఎక్కువ అని చెప్పారు. ఈ నేపథ్యంలో 1.5 కోట్ల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు 4 లక్షల వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అయితే ఈసారి ఎన్నికల కోసం 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో 55 లక్షలకు పైగా ఈవీఎంలను ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో 100 ఏళ్లు పైబడిన ఓటర్లు 2 లక్షలకు పైగా ఉన్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ చెప్పారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లి ఓటు వేపిస్తామని చెప్పారు. ఈసారి దేశంలోనే తొలిసారిగా 85 ఏళ్లు పైబడిన ఓటర్లు, 40శాతం కంటే ఎక్కువ ఉన్నట్లు చెప్పారు. అయితే ఈ ఓటర్లకు ఫారమ్‌లు పంపి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేసింది. ఇకపోతే తమతమ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తున్నారు? ఆ అభ్యర్థి చరిత్ర ఏంటి? క్రిమినల్ రికార్డ్ కలిగి ఉన్నాడా? అనే వివరాలను తెలుసుకోవడానికి 'నో యువర్ క్యాండిడేట్ అనే అప్లికేషన్ ఓటర్ల కోసం అందుబాటులోకి ఉందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఆ అభ్యర్థుల ఆస్తుల దగ్గర నుంచి కేసుల వివరాల దాకా.. ప్రతి విషయం అందులో ఉంటాయని తెలిపారు. ఒకవేళ ఓ అభ్యర్థి క్రిమినల్ రికార్డ్ కలిగి ఉంటే.. ఆ వివరాలను అతను తప్పకుండా న్యూస్ పేపర్లు, టీవీలకు మూడుసార్లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగే.. క్రిమినల్ రికార్డ్ కలిగిన అభ్యర్థిని ఏ ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీకి రంగంలోకి దింపాలన్న వివరణ రాజకీయ పార్టీలు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. అంతేకాదు.. అవినీతి అక్రమాలను అరికట్టేందుకు తాము ఓటర్ల సహకారంతో సాంకేతికతను వినియోగించుకోవాలని అనుకుంటున్నామని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఓటర్లకు ఏదైనా




ఫిర్యాదు చేయాలనుకుంటే.. 'సీ-విజిల్' యాప్‌ని ఉపయోగించాలని కోరారు. డబ్బులు పంచుతున్నా, ఉచితాలు సరఫరా చేస్తున్నా, నియమాలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. వెంటనే ఒక ఫోటో తీసి, యాప్‌లో తమకు ఫిర్యాదు అందజేయాలని అన్నారు. అప్పుడు మొబైల్ లొకేషన్ ఆధారంగా.. ఆ ప్రాంతానికి తమ బృందాన్ని 100 నిమిషాల్లోపే పంపిస్తామని.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాతనే జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. భద్రతా కోణంలో చూస్తే అక్కడ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడం సాధ్యం కాదని ఆయన తెలిపారు. శనివారం ఆయన 2024 సార్వత్రిక, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఏప్రికల 19 నుంచి ప్రారంభమై ఏడు దశలలో లెక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువతాయి. లోక్‌సభ ఎన్నికలతోపాటు జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలను ఎందుకు నిర్వహించడం లేదని విలేకరులు ప్రశ్నించగా అక్కడ ప్రతి అభ్యర్థికి భద్రతను సమకూర్చవలసి ఉంటుందని, దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహిస్తున్న సమయంలో అది సాధ్యం కాదని సిఇసి తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2023 డిసెంబర్‌లో జమ్మూ కశ్మీరు పునర్వవస్థీకరణ చట్ట సవరణ జరిగిందని, అప్పటి నుంచే ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణ అంశాన్ని పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. 2019లో జమ్మూ కశ్మీరు పునర్వవస్థీకరణ చట్టం ఆమోదం పొందింది. 107 అసెంబ్లీ స్థానాల ఏర్పాటుకు అవకాశం ఉంద.ఇ అందులో 24 పాక్ ఆక్రమిత కశ్మీరులో ఉన్నాయి. పునర్విభజన కమిషన్ అక్కడకు వచ్చినపుడు సీట్ల సంఖ్యలో మార్పులు జరిగాయి. పునర్వవస్థీకరణ చట్టానికి, పునర్వభజనకు పొంతన కుదరడం లేదు. అది 2023 డిసెంబర్‌లో జరిగింది. 2023 డిసెంబర్ నుంచి మా పని మొదలైంది అని సిఇసి అన్నారు. పార్లమెంటరీ ఎన్నికలతోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని జమ్మూ కశ్మీరులోని అన్ని రాజకీయ పార్టీలు చెప్పాయని, అయితే ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని పాలనా యంత్రాంగం తెలిపిందని ఆయన వివరించారు. ప్రతి నియోజవకర్గంలో 10-12 మంది అభ్యర్థులు ఉంటారని, మొత్తంగా చూస్తే 1000 మందికిపైగా అభ్యర్థులు ఉంటారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థికి భద్రతను కల్పించాల్సి ఉంటుందని, ఈ సమయంలో అది సాధ్యం కాదని సిఇసి తెలిపారు. అయితే ఈ ఎన్నికలు ముగిసిన తర్వాత సాధ్యమైనంత త్వరలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

## ప్రసారభారతి చైర్మన్‌గా నవనీత్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

ముగిసింది. ప్రసారభారతి చైర్మన్ పదవిలో ఉన్న వారి గరిష్ట వయోపరిమితి 70 ఏళ్లు. నవనీత్ కుమార్ సెహూల్ ను ఎంపిక చేస్తూ సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల వరకు లేదా 70 ఏళు వయోపరిమితి వచ్చే వరకు ఈ పదవిలో సెహూల్ కొనసాగుతారు. ఈమేరకు సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ మార్చి 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ నేతృత్వంలో సెలెక్షన్ ప్యానెల్ నవనీత్ కుమార్ సెహూల్‌ను ఎంపిక చేసింది.

## రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

మొదటిపేజీ తరువాయి..

తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా-భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృ తంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచుకుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

## ఢిల్లీ ఎపిభవన్ విభజనపూర్తి

మొదటిపేజీ తరువాయి..

పటౌడి హౌజ్ 5 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక ఏపీ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ కు మొత్తం 11 ఎకరాల 53 గుంటల భూమిని కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 5 ఎకరాల 78 గుంటల గోదావరి, స్వర్ణముఖి బ్లాక్ లు కేటాయించింది. నర్సింగ్ హాస్టల్ లో 3 ఎకరాల 35 గుంటలు, పటౌడి హౌజ్ లో 2 ఎకరాల 39 గుంటల భూమిని కేటాయించింది.

ఈ మొత్తం ప్రతిపాదనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంగీకారం తెలిపాయి. ఉమ్మడి ఆంధప్రదేశ్ విభజన జరిగి దాదాపు పది సంవత్సరాల తర్వాత ఏపీ భవన్ విభజన అంశం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఏపీ భవన్‌ను విభజన చేస్తూ శనివారం కేంద్ర హోంశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ భవన్ విభజనపై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ అంగీకారం తెలిపింది. ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాల 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు.. ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇక తెలంగాణ త్వరలోనే కొత్త భవనాలను నిర్మించే అవకాశం ఉంది.

# ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందుండటం శుభపరిణామం

**మందమర్రి , మార్చి 16(ప్రజాజ్యోతి) :**

రామగుండం-3 ఏరియాలోని ఓసి 1 ఉపరితల గనిలో శుక్రవారం నిర్వహించిన "ప్రొడక్షన్ డే" లో భాగంగా 20.5 షావెల్ పని గంటలతో రోజూ వారి ఉత్పత్తి కి 5000 టన్నులు అదనంగా అనగా మొత్తం 18000 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన ఓసి 1 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణతో పాటు, ఉద్యోగులు, సూపర్వైసర్లకు, అధికారులకు సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓ.సి.-1 ఉపరితల గని ఉద్యోగులతో మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందుండటం శుభపరిణామం అని, వయస్సుతో తేడా లేకుండా యువ ఉద్యోగులతో పోటీ పడుతూ విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించడం చాలా సంతోషం అన్నారు. ముమ్ముందు ఇదే ఒరవడిని కొనసాగిస్తూ



సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. తదుపరి డైరెక్టర్ (ఆపరేషన్స్ పర్సనల్) ఎన్.వి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఓ.సి.-1 ఉపరితల గని సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ, సింగరేణి సంస్థ లోనే మొదటి ఉపరితల గని అయినటువంటి ఓ.సి.-1 బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాలో ముందుంటూ ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ హాజరైన ప్రతి ఉద్యోగితో ప్రత్యేకంగా మాట్లాడి వారిని అభినందిస్తూ ప్రోత్సహించడంతో ఉద్యోగులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్.జి-3 జి.యం. ఎన్.సుధాకర రావు సంబంధిత ఉద్యోగులలందరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జిఎం (ఆర్‌డి, ఎస్టేట్స్) ఎస్.డి. ఎం. సుభాని, ఎస్వో టు డైరెక్టర్ (ఆపరేషన్స్) డి.లలిత్ కుమార్, ఇంఛార్జి జిఎం ఎన్.రాధాకృష్ణ, డిజీఎం, ఐఇడి కే.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస్, మేనేజర్ ఉదయ్ హరిజన్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివైపిఎం గుర్రం శ్రీహరి, గుర్తింపు సంఘ ప్రతినిధి డి.టి.రావు, ప్రాతినిధ్య సంఘ ప్రతినిధి గడ్డం తిరుపతి, అధికారులు క్రాంతి,శ్రీనివాస్, సూపర్వైజర్ సాంబయ్య, ఆపరేటర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం



**రామకృష్ణాపూర్, మార్చి 16 (ప్రజా జ్యోతి)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు గద్దెరగాడి దుబ్బపల్లి అంగన్వాడి కేంద్రాలలో నిర్వాహకుల ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది.అనంతరం అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ఏడవ వార్డు కౌన్సిలర్ పొలం సత్యం హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహార విలువలు పాటించుకుంటూ పుట్టబోయే బిడ్డకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా ఇచ్చే పోషక ఆహార పదార్థాలను స్వీకరించి వారి ఎదుగుదల కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుజాత, హేమలత, నీలారాణి,ఏఎన్ఎం విజయ నిర్మల, ఆశా వర్కర్స్ జమున, ఆర్పీలు కొమల, రజిత, పాల్గొన్నారు.

## మందమర్రిలో విషాదం..

### గని కార్మికుడు మృతి



**మందమర్రి , మార్చి 16(ప్రజాజ్యోతి) :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా లోని సింగరేణి ఏరియా వర్క్ స్టోర్ లో కార్మికుడు కర్రే రాజు ప్రమాదానికి గురై మృతి చెందిన విషాద సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. కాసిపెట్ 2వ గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్న రాజు స్థానిక ఏరియా స్టోర్ లో డబ్లుస్టాప్ రేకులను క్రేన్ ద్వారా లారీలోకి లోడ్ చేస్తుండగా లోడింగ్ స్వింగ్ తెగి రాజుపై పడింది. గమనించిన క్రేన్ ఆపరేటర్ మరో ఐదు గురు కార్మికులు కలిసి టన్నునర బరువు ఉండే ఇనుప రేకుల కట్టను తొలగించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏరియా జీఎం సంబంధిత అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకు న్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ ఇతర నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యమే నిండు ప్రాణం తీసిందని మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. భాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# ఎన్నికల కోడ్ అమలు పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**అధికారులకు ఎన్నికల నిర్వహణ పై ట్రైనింగ్ సమన్వయంగా పనిచేయాలని ఆదేశించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 16 ప్రజాజ్యోతి**

నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం లో పార్లమెంట్ ఎన్నికలను అత్యంత పకడ్బందీ గా నిర్వహించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టార్, రూట్, పోలీస్ అధికారులకు ఎన్నికల నిర్వహణ పై ట్రైనింగ్ నిర్వహించారు. ఈ సంధ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్, రూట్, పోలీసు అధికారులు కలిసి సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలు కాగానే ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనల పోస్టర్లు



ఉండకూడదని తెలిపారు. మద్యం అమ్మకాలు కూడా నిలిపివేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగ ఓటర్ల కోసం ర్యాంప్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ఎండా కాలం దృష్ట్యా త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, అత్యవసర వైద్య సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని చెప్పారు. గతంలో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ఓటింగ్ ఓటింగ్ శాతం పెంచడా నికి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమస్యలపై ఫిర్యాదులను చేయడానికి తెచ్చిన సీ విజిల్ యాప్ గురించి కూడా ఓటర్లకు తెలియ జేయాలని చెప్పారు. ఎన్నికల టోల్ ఫ్రీ నంబరు - 1950 పై కూడా అవగాహన కల్పించాల న్నారు. నిర్మల్ జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపా రు. షాడో పోలింగ్ కేంద్రాల్లో నెట్వర్క్ ఇబ్బం దులు ఉండటం వల్ల పోలింగ్ అధికరులు టెలికా మ్ అధికారులను సమన్వయ పరుచుకొని శాటిలైట్ ఫోన్‌ల వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రూట్ ఆఫీసర్లు పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్‌ను పది రోజుల్లోగా అధికా రులకు అందించాలని తెలియజేశారు. ఈవీఎం కమిషనింగ్ లో భాగంగా ఈవీఎమ్ ల పనితీరు పై సిబ్బంది



అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. ఎన్నికలకు ఒకరోజు ముందు రోజు నుంచే పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం లో ఎటువంటి రాజకీయ పార్టీ కార్యకలాపాలు ఉండకూడదని తెలిపారు. ఎన్నికల జరిగే 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలోనే 50 ఓట్లకు మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి మూడు సెట్ల ఓటింగ్ మిషన్లు అందజేయబడతాయని చెప్పారు. పోలింగ్ జరిగే రోజు సెక్టార్ అధికారులు కనీసం మూడు సార్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి, ఎన్నికల సరళిని పరిశీలించాలని ఆదేశించారు. గత ఎన్నికలలో అనుభవాల దృష్ట్యా సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు, ఏవీఎం లకు పోలీసులు పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయా సూచించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 12 డీ ఫారం కి సంభందించిన సమాచారాన్ని అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈవో రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**రామకృష్ణాపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు కౌన్సిలర్ బొద్దుల రమ్య ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను శనివారం ప్రారంభించడం జరిగింది.ముష్క శంకర్ ఇంటి వద్ద నుండి 4.20 లక్షల రూపాయల మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు డాక్టర్ రాజా రమేష్ బాబు, గాండ్ల సమ్మయ్య చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు జరుగు తున్నందున, ఎమ్మెల్యే నిధుల నుండి నిధులు తెప్పించి కార్యక్రమం చేస్తున్నామనడం అవస్థవమని అన్నారు. కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో బాల్కసుమన్ ఆధ్వర్యంలో నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

## ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**రామకృష్ణాపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి)**

నెన్నెల మండలం మైలారం గ్రామానికీ చెందిన వేల్పుల రాజం భూమక్క దంపతులు వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి కూతురు రాణి వివాహం కోసం పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ వారి కుటుంబానికీ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ఉంటే వారి కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు బి.భూమేష్, అధ్యక్షులు బి.లక్ష్మణ్, సభ్యులు బి.సంపత్, యస్ మహేందర్, సిహెచ్ అశోక్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథలో కనీస వేతనాలు చెల్లించాలి

## శ్రమ దోపిడీ ఆరికట్టాలి

**ఠాకూర్ తిరుపతి. జిల్లా అధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**నిర్మల్ మార్చ్ 16 ( ప్రజాజ్యోతి )**

మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని పి .ఎల్. ఆర్, కంపెనీ దోపిడీని అరికట్టాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. కడం ప్రాజెక్టు నుండి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్న పి .ఎల్ .ఆర్ కంపెనీ వాటర్ సప్లయర్స్ కు తదితర కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా శ్రమదోపిడి గురి చేస్తున్నారు. 16 వేల రూపాయలు వేతనం చెల్లించవలసి ఉండాగా కేవలం ఎనిమిది వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారు. ఇప్పటికీ ఐడెంటి కార్డు కూడా కార్మికులకు ఇవ్వలేదు .వేతనాలు ఇవ్వడంలో చాలాసార్లు జాప్యం చేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 70 నుండి 80 మంది కార్మికులు పనిచేస్తుంటే 150 మంది పని చేస్తున్నట్టుగా తప్పుడు లెక్కలు చూయించి ప్రభుత్వం



నుంచి డబ్బులు కాజేస్తున్నారు. వెంటనే శ్రమ దోపిడిని అరిక ట్టాలని ,కార్మి కులకు కనీస వేతనాలు ఇవ్వాలని పీ.ఏఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏవో కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు అండగా పోరాటాలను ఉదృతం చేసి మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మెడలు వంచి జీతాలు ఇప్పిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాకూర్ తిరుపతి. జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్. జిల్లా నాయకులు చందుల సాయికిరణ్ లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రాజేష్ కాచువా



**ప్రజాజ్యోతి మార్చి 16(చెన్నూరు)**

పట్టణంలోని పాత బస్టాండు సమీపంలో కొన ఊపిరితో విగత జీవిగా పడి ఉన్న ఓ ఆవును రక్షించి పట్టణానికి చెందిన రాజేష్ కాచువా మానవత్వం చాటుకున్నారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆవును గమనించిన ఆయన హుటాహుటిన ఓ పశు వైద్యుడిని పిలిపించి తన సొంత ఖర్చులతో ఆవుకు వైద్యం చేయించి ఆవు ప్రాణాలను కాపాడి పలువురి మన్ననలు పొందారు. మార్వాడీ వర్గానికి చెందిన రాజేష్ కాచువా తన తాత గారి పేరున పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, పట్టణంలోని ప్రతాప మారుతీ దేవాలయానికి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తూ స్థానికుల ఆధారాభిమానాలను పొందుతున్నారు.

## పంజర గ్రామం వద్ద ద్విచక్ర వాహనం ఢీ కొట్టి ఘటన స్థలంలో 15 నెలల పాప మృతి

### ఫాతిమా పాప తలపై నుండి వెళ్లిన గ్యాస్ సిలిండర్ సప్లై చేసే బెలేరో వాహనం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి మార్చి 16 ప్రజాజ్యోతి**

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం కంజర గ్రామం లో ఉదయం10బి20 నిమిషాల ప్రాంతంలో దిలావర్ పూర్ కు చెందిన కొత్తిమీర శ్రీనివాస్ అను అతను భారత్ గ్యాస్ సిలిండర్లను కంజర గ్రామం లో సప్లై చేయుటకు బెలోరో వాహనం బండి నెంబర్. 2191 పై వెళ్లగా కొత్తిమీర శ్రీనివాస్ వాహనాన్ని అతివేగంగా ఆ జాగ్రత్త మరియు నిర్లక్ష్యంతో నడుపుకుంటూ వచ్చి కంజర గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ సాదిక్ యొక్క కూతురు అయిన అనయఫాతిమా 15 నెలలును ఢీ కొట్టి తన తలపై నుండి వాహన చక్రాలు పోనిచ్చి నందున అనయ్ ఫాతిమా సంఘటన స్థలంలో అక్కడికక్కడే మృతి చెందింది ఈ సందర్భంలో పోలీసుల కు సమాచారం అందిన వెంటనే దిలావర్ పూర్ పోలీస్ ఎస్ఐ పి సుమంజలి వాహనదారునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్ష కేంద్రం లోకి ఎలాంటి ఎల క్ట్రానిక్ పరికరాలు మొబైల్స్ అనుమతించబడవు**

**ఈ నెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షలు**

**పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందో బస్తు**

**పరీక్షలు ఉదయం 9: 30 నుండి 12:30 వరకు**

**పరీక్ష కేంద్రంలో అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబం ధిత అధికారుల సమావేశం ని ర్వహించిన జిల్లా పాలన అధి కారి రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 16, (ప్రజాజ్యోతి)**

ఈ నెల 18 వ తేది నుండి ఏప్రి ల్ 2 వ తేది వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించే వారి పై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పాలన అధికారి రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శని వారం సంబం ధిత అధికారులతో టెలి కాన్ఫరె న్స్ లో మాట్లాడుతూ ఈ నెల మార్చ్ 18వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కా నున్నాయని. ఈసారి నిమిషం నిబంధనలను ఎత్తివేయగా ఐదు నిమిషాల వరకు విద్యార్థు లను అనుమతించడం జరుగు తుందని అన్నారు. పేపర్ లీకేజ్ వంటి పరిణామాలు జరగకుం డా



గట్టి చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుం దని, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ఇన్విజిలేటర్స్ ఉద యం 8 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకొని అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. వి ద్యార్థులు బ్లూ, బ్లాక్ పెన్స్ మా త్రమే వాడాలని, ఓఆర్ ఎం షీ ట్స్ విద్యార్థులకు అందించే స మయంలో జాగ్రత్తలు పాటించా లని ఆన్నారు.సీసీ కెమెరా ఫుటే జ్ రికార్డ్ అవుతుందా లేదా చెక్ చేయాలని, పరీక్షలకు సంబం ధించిన ప్రతిదీ సీసీ కెమెరా ల సమక్షం లోనే జరగాలని ఆదే శించారు. ముఖ్యంగా విద్యార్థు లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు ఫర్నిచర్ అన్ని సదు పాయాలు ఏర్పాటుచేయాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాల ని అన్నారు. మాల్ ప్రాక్టీస్ జర గకుండా జాగ్రత్తలు పాటించాల ని ఆదేశించారు. హాల్ టికెట్ తీసుకొని వారు వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకో వచ్చునని అన్నా రు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలోకి విద్యార్థులు, అధికారులు పరీక్ష ల సిబ్బంది ఎవరు కూడా పరీక్ష కేంద్రాల లోకి మొబైల్స్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రాకూడదని స్పష్టం చేశారు. ప రీక్షలు పూర్తయ్యాక ప్రశ్నాపత్రా లను పోలీస్ బందోబస్తుతో తర లించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మందులతో పాటు వారికి ఓ ఆ ర్ ఎస్ ప్యాకెట్ల తో సహా వైద్య బృందాల ఏర్పాటు, అంతరా యం లేకుండా నిరంతరం వి ద్యుత్ సరఫరాను అందించాల ని, సకాలంలో విద్యార్థులు పరీ క్షలకు హాజరయ్యేందుకు విద్యా ర్థుల సౌకర్యాలతో బస్సులు ఏ ర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సి బ్బంది పరీక్షల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. ఈ పరీ క్ష కేంద్రాలకు చీఫ్ సూపరిన్ టెం డెంట్లు, శాఖల అధికారులు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్, ఫ్ల యింగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చే యడం జరిగిందని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ, సం బంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొ న్నారు.

# కవిత అరెస్టు రాజకీయ కుట్రే

**- పట్టణంలో నిప్పు రాజేసిన ఎమ్మెల్సీ కవిత అరెస్టు**

**- కవిత అరెస్టుకు వ్యతిరేకంగా రోడ్డుపై బైటయించి బీఆర్ఎస్ నేతల ఆందోళన**



**ప్రజాజ్యోతి మార్చి 16(చెన్నూరు)**

ఎమ్మెల్సీ కవిత అరెస్టు వెనక రాజకీయ కుట్ర జరుగుతుందని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఏకమై పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డిస్టిబొమ్మను దహనం చేసి, పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలోని రోడ్డుపై బైటయించారు. కవిత ఇంట్లో ఈడీ సోదాల పేరుతో ఆమెను అరెస్టు చేయడం సబబు కాదని, బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కొనలేకనే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని, ఇప్పటికైనా బేషరతుగా కవితను వదిలిపెట్టి ఆమెకి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి, మల్లెల దామోదర్, కౌన్సిలర్ రెవెల్లి మహేష్, ఎంపీటీసీ నాగవత్ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, సాధనబోయిన కృష్ణ, బోగే భారతి, ఎండీ ఆరిఫ్, మేడ సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సంగెం, మార్చి 16,(ప్రజా జ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన ముప్పు రాములు ఇటీవల మృతి చెందారు. శనివారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి మండల రజక సంఘం తరపున రాములు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకట్రాజం ఆధ్వర్యంలో 2 వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్, ఉపాధ్యక్షులు అలుగునూరి రమేష్, కార్యదర్శి యువరాజు, కోశాధికారి రాములు, కార్యవర్గ సభ్యులు , సమ్మయ్య, ముప్పు నాగేష్, దేవేందర్, రమేష్, సంపత్, శ్రీను, యాదయ్య,బర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని సన్మానం చేసిన జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర్లు



**మహబూబాబాద్ జిల్లాప్రతినిధి మార్చి16( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా నిలబడుతున్న అజ్మీర సీతారాం నాయక్ని సన్మానించిన బిజెపి నాయకులు సీతారాం నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. మిగిలిన పార్టీలు ఈ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎలాంటి సేవ చేయలేదు అలాంటి వారిని గెలిపిస్తే ఈ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి పథం ఉండదు అన్నారు.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీచేసే అభివృద్ధి పనులను చూసి ఓటేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు ఎలమంచిల వెంకటేశ్వరరావు మాజీ అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి హిందూ భారతి భూక్యా సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

* ప్రజాపాలన కి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా వేడుక
* ప్రజా సంక్షేమమే పరమావధి గా 100 రోజులు పూర్తి



**గార్ల,మార్చి 16(ప్రజా జ్యోతి) :** గార్ల మండలం స్థానిక నెహ్రూ సెంటర్ పరిధి లోని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గార్ల మండల కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వేడుకలో జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శ్రీమతి సంసద్ బేగం,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసారు, ఈ సందర్భంగా గార్ల మండల ఎంపీపీ బట్టు నాగరాజు,మాజీ ఎంపీపీ,ఎంపిటిసి సభ్యులు మాలోతు వెంకట్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలని అమలు చేసి రాష్ట్ర పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే రోజుల్లో ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి ప్రజలందరికీ చేరువలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భయ్యా సురేష్, బొడ్డు నరసింహారావు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ మొయిన్ ఖాన్, మీరా పటాన్, షేక్ సత్తార్, నగేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమాలు



**మహాముత్తారం,మార్చి 16.(ప్రజాజ్యోతి):** మండలంలోని మాదారం నిమ్మగూడేం గ్రామాలలో శనివారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార నియమాలు బాలమృతం 3-6 సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ విద్యపై పోషకలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో వంటకాలు చేసి వాటి వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు.తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ మమత అంగన్వాడీ టీచర్లు అయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# మరోమారు మోదీ సర్కార్

**- మహబూబాబాద్ బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్**



**మరిపెడ, మార్చి 16( ప్రజా జ్యోతి ):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా మెజార్టీ స్థానాలు గెలుపొంది మూడోసారి మోదీ సర్కార్ కొలువుదీరనుందని, ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ కోసం బీజేపీని ప్రజలంతా కలిసి బలపర్చాలని మహబూబాబాద్ బిజెపి అభ్యర్థి మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రలో అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ లోక్ సభ స్థానం తనకు కేటాయించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్ షా తో పాటు పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర ఇంచార్జి తరుణ్ చుంగ్ సహా పార్టీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు, కార్యకర్తలు, నాయకులు బీజేపీ పార్టీ గెలుపునకు అహర్నిషలు కృషి చేయాలని, ప్రధానంగా ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు రాబట్టే విధంగా కృషి చేయాలన్నారు. గడచిన పదేళ్లలో మోదీ హయాంలో దేశం ప్రపంచంలోనే తిరుగులేని శక్తిగా మారిందని, రానున్న రోజుల్లో మరో మారో అధికారంలోకి వస్తే దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కమలం గుర్తును బలపర్చి బీజేపీ అభ్యర్థి అయినా నన్ను గెలిపించాలన్నారు.ప్రజలతో ఓట్లు వేయించుకుని ప్రజలనే తలదన్నేలా వ్యవహరించిన బీఆర్ఎస్ అహంకారాన్ని ఓటర్లు అణచివేశారని తెలిపారు. గత పదేళ్ళలో దేశాభివృద్ధి, పుణ్యక్షేత్రాల అభివృద్ధి, నీతి నిజాయితీ వంటి అంశాలు బీజేపీని మూడోసారి అధికారంలోకి తెస్తాయని, నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ 12 సీట్లలో గెలుపు ఖాయమని అన్నారు. అయోధ్యను అభివృద్ధి చేసిన మోడీని దక్షిణ భారతంలో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. తనపై నమ్మకంతో మోడీ టికెట్ ఇచ్చారని, మహబూబాబాద్ లో గెలిచి తీరుతానని అన్నారు. ములుగులో గిరిజన విశ్వ విద్యాలయం తీసుకొచ్చానని, పాస్‌పోర్ట్ కేంద్రం తో పాటు రామప్పకు గుర్తింపు తేవడంలో తన పాత్ర ఉందని అన్నారు. గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు,బీజేపీ మరిపెడ మండల అధ్యక్షుడు బింగి రమేష్,పట్టణ అధ్యక్షులు లింగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కార్



**-తెలంగాణ లో బిఆర్ఎస్ పటిష్టంగా ఉంది**
**-కవిత అరెస్ట్ అప్రజాస్వామిక చర్య**
**-కవితను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము...కడియం**

**స్టేషన్ ఘనపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి ):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో చేపట్టిన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా శనివారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో బయలుదేరి నేషనల్ హైవేపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ లోకసభ ఎన్నికల ముందు భారత రాష్ట్ర సమితిని మానసికంగా దెబ్బతీయలనే ఆలోచనతో కుట్రపన్నుతున్నారని, ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం భారత రాష్ట్ర సమితి పార్టీ ని అనగదొక్కే క్రమంలో భాగమేనని అన్నారు. సికింద్రబాద్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ, అదే రోజు ఈడీ లు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ప్రజాస్వామ్య వాదులందరు దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కొద్దీ శాతం ఓట్లతో మాత్రమే బిఆర్ఎస్ ఓడిందని తెలిపారు. తెలంగాణలో బారాస పటిష్టంగా ఉందన్నారు. మానసికంగా కృంగదీయడం కోసమే ప్రతిపక్షాలను కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేర్చుకుంటున్నాయన్నారు. స్టేషన్ ఘనపూర్ కార్యకర్తలందరు భారత రాష్ట్ర సమితి వెంటే ఉన్నామన్నారు. ప్రజల పక్షాన మా గొంతు ఎత్తుతామని , బిజెపి దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. 370 సీట్లు గెలిచిన బిజెపి కి అభ్యర్థులు దొరకక అభ్యర్థులను వివిధ పార్టీల నుండి చేర్చుకోవడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే, రైతుల పైన ప్రేమ ఉంటే వాళ్ళ పంటలకు నీరిచ్చి రైతులను కాపాడాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రైతుల కోసం , మరియు హక్కుల కోసం పోరాడుతామన్నారు. అనంతరం ధర్నా కేంద్రం నుండి ఘనపూర్ శివునిపల్లి రోడ్డు గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్ట్

*** బీఆర్ఎస్ నాయకులు**



**చిట్యాల మార్చి 16( ప్రజాజ్యోతి )** రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరె పెల్లి మల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత, అక్రమ అరెస్టును ఖండిస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అరెస్టు అక్రమమని సుప్రీంకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా, ఈడి సోదాల పేరుతో అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు అకారణంగా అరెస్టు చేయడం రాజకీయ కక్ష.కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని ఇది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేనని ద్వియబట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో ముందుకు పోతున్న రాష్ట్రాన్ని చెల్లాచెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బీజేపీ జాతీయ నేతల కుట్రలో భాగమేనని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడికి భూమి పూజ



**చిట్యాల మార్చి 16 (ప్రజాజ్యోతి)** మండలంలోని గోపాలపురం గ్రామంలో శనివారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూపాలపల్లి ని యోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, కుల సంఘం నాయకులు బత్తిని నారా యణ, పులి కిరణ్ గౌడ్ లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సానుకూలంగా స్పందించి రూ 12 లక్షలతో మంజూరు చేయగా గుడికి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు కోరుకొప్పుల అశోక్, కోల వెంకటేశ్వర్లు ,బత్తిని శంకర్, పోశాల రాజు ,మూల సురేష్, తీర్థాల సుధాకర్, శ్రీరామ్ సదయ్య, గోవింద నరేష్, కటుకం సదయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన జడ్పీటీసీ

**టేకుమట్ల మార్చి 16 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానించిన జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పి రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు,రాజేందర్, రామారావు, మైపాల్ రెడ్డి, స్వామి రావు సారయ్య, రాజిరెడ్డి,నారాయణరావు, తిరుపతి,సతీష్ రావు,కిరణ్ రావు, రాజమౌళి, సర్రోత్తం రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాలుగొన్నారు.



## తాసిల్దార్ జగన్‌పై జరిగిన భౌతిక దాడికి రెవిన్యూ ఉద్యోగుల నిరసన



**రఘునాథ పల్లి, మార్చ్ 16( ప్రజాజ్యోతి):** జనగామ నయబ్ తహసీల్దార్ జగన్ పై జరిగిన భౌతిక దాడికి నిరసనగా రఘునాథపల్లి మండల రెవిన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు. శనివారం రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్దా రెవిన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జనగామ నయబ్ తహసీల్దార్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఎంఆర్ఐ బాలరామస్వామి, ఏఆర్ఐ శ్రీనివాస్ రావు, మండల్ సర్వేయర్మహేందర్,జూనియర్ అసిస్టెంట్ అనిత, ఐలమల్లయ్య జూనియర్ అసిస్టెంట్, శారద జూనియర్ అసిస్టెంట్, రవీందర్ రికార్డు అసిస్టెంట్, అనిల్ రికార్డు అసిస్టెంట్, వెంకటయ్య రికార్డు అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటూ టీకా పశువులకు రక్ష

**ఎంపీపీ కందగట్ల కళావతి**

**సంగెం, మార్చి 16,(ప్రజా జ్యోతి):** పసివార్ధక శాఖ ఆధ్వర్యంలో సంగెం, కుంటపల్లి గ్రామాలలో పాడి పశువులకు గాలికుంటూ టీకాలను ఎంపీపీ కందగట్ల కళావతి తో కలిసి పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గాలికుంటు టీకా వేయడం వల్ల పశువులకు రక్ష అని అన్నారు. పశువులకు వైరస్ ద్వారా వ్యాపించే గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశుసంవర్ధక శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. గ్రామాలలో పాడి రైతులు తమ ఆవులు, ఎద్దులు, గేదెలకు తప్పకుండా గాలి కుంటు టీకా వేయించాలని పశుకాపరులకు సూచించారు. పశువులకు ఈ వ్యాధి లక్షణాలు ఉంటే పశు వైద్యాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గాలికుంటు నివారణ టీకాలు వేసుకొని పశుసంపదను రోగాల భారి నుండి కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య, కందగట్ల నరహరి, పురం శ్రీను పంచాయతీ కార్యదర్శి వజీద్, రవీందర్, పులి సాంబయ్య, పశువు కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిరసన

* ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి



**లింగాల గణపురం, మార్చి16 (ప్రజాజ్యోతి);** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత డిల్లీ మద్యం కేసులో అరెస్టు అయిన సందర్భంగా ఆ అరెస్టు కు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు పిలుపు నివ్వగా స్టేషన్ ఘన్పూర్ నియోజక వర్గంలో శాసన సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నియోజక వర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమానికి లింగాల ఘనపురం మండలములోని మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దూసరి గణపతి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ భాస్కర్, బుషిగంపల ఆంజనేయులు, గోపాల్ దాస్ ఉపేందర్, మబ్బు కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**-ఎంఈఓ కోడెపాక రఘుపతి.**



**చిట్యాల మార్చ్ 16 ( ప్రజా జ్యోతి)** ఈనెల 18 నుంచి 10 వ తరగతి వార్షిక పరీక్షలలో వసతులు సర్వం ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు వసతులను పరిశీలించారు . అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 158 మంది విద్యార్థులు,టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో 108 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్లు, వేసవి దృష్ట్యా విద్యార్థులకు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం ,144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుంది .పరీక్షా కేంద్రాలకు సరిపడా ఇన్విజిలేటర్ సిబ్బంది నియమించడం జరిగిందని ఎంఈఓ కోడెపాక రఘుపతి పేర్కొన్నారు.

## తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**స్టేషన్ ఘనపూర్, మార్చి 16 ( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రం లోని గుట్టపై వెలిసినటువంటి శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థాన స్వామి వారి బ్రహ్మోత్సవాలు తొలక్కంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేద మంత్రాల మధ్య శనివారం స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిరుమలనాథ స్వామి దేవస్థానం చైర్మన్ నీల నరసింహులు ముదిరాజ్, వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య, డైరెక్టర్ల ఇంచార్జ్ బొజ్జ రాజు ముదిరా జ్, డైరెక్టర్లు ప్రతాపగిరి కుమారస్వామి, గట్టు రాజు, గట్టు రమ రమేష్, గుంటి నరేష్, గోనెల రాజేందర్, ముప్పిడి రాములు, పొన్న సత్యనారాయణ, మోటం రామకృష్ణ, అర్చకులు కలకోట రంగాచార్యులు, కలకోట రామాచార్యులు,జీడి కంటి వరుణాచార్యులు, భక్తులు గన్ను శ్రీనివాస్,యాద శ్రీనివాస్, రాజయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత అరెస్టు అప్రజాస్వామికం

*** రంగు రాంబాబు గౌడ్**

**రఘునాథపల్లి, మార్చి 16 ( ప్రజాజ్యోతి):** లోక్ సభ ఎన్నికల్లో లబ్ది పొందెందుకు బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని బిఆర్ఎస్ మండల యువజన నాయకులు రంగు రాంబాబు గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్ ను శనివారం ఆయన తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా రంగు రాంబాబు గౌడ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఈడి అరెస్టు చేయడం తెలంగాణ ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించుకున్న చరిత్ర బీఆర్ఎస్ శ్రేణులకు ఉన్నదని అన్నారు. అక్రమ అరెస్టులకు బీఆర్ఎస్ కుటుంబాలు భయపడేది లేదని అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఎల్లప్పుడూ పార్టీకి అన్నివేళలా అండగా ఉండేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# అంబేద్కర్ భవన్ తుంగతుర్తి కే తలమానికం : ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి మార్చి 16 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో భారత రత్న డా. బీఆర్. అంబేద్కర్ భవన్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజల కల నెరవేరిందని, ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సుమారు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించిన అంబేదర్కర్ భవన్ ను శనివారం ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో నిర్మించిన ఈ భవనం తుంగతుర్తికే తలమానికంగా ఉందని పేర్కొన్నారు. సుమారు 300 మందితో సమావేశం ఏర్పాటు చేసుకున్నందుకు వీలుగా విశాలమైన ఆడిటోరియాన్ని తీర్చిదిద్దారని అన్నారు. దేశ ప్రజలందరికీ హక్కులు రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో రెండు నూతన గదుల ఏర్పాటు, చుట్టు ప్రహరీని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం లోని ప్రజలంతా ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని





తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనానికి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహనీయుడు అంబేద్కర్ చిత్రపటాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రభాకర్, ఏఈ కృష్ణమూర్తి, తాహసిల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీవో భీమ్ సింగ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, తిరుమల ప్రగడ కిషన్ రావు, మద్ది కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి ప్రవీణ్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, అజయ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, గంగరాజు యాదవ్, గుండ గాని మహేందర్ గౌడ్, ఆకారపు ముత్తి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ ప్రజల నీటి దాహార్తిని తీర్చిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

### ఒకే రోజూ మూడు మోటార్లు ప్రారంభం

కొండ మల్లేపల్లి మార్చి 16 ప్రజా జ్యోతి:
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారి సూచనల మేరకు వేసవికాలం దృష్ట్యా గుమ్మడవెళ్ళి గ్రామ పంచాయతీ లో బోర్ ప్రెస్సింగ్ చేపించి నూతనంగా మూడు మోటార్లను బిగించి వాటిని ప్రారంభించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి.



ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,ఎంపీటీసీ జగన్ నాయక్ ,మాజీ ఎంపీటీసీ ఈశ్లవత్ శంకర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ బొడ యాదయ్యా, బచ్చనబోయిన శ్రీను,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, బూడిద మల్లేశ్ ఎరుకొండ రాము, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ ,అంజి ,విజయ్ కోటి,బొడ్డుపల్లి రామకృష్ణ ,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి

తుంగతుర్తి మార్చి 16 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, మంగమ్మ దంపతుల కుమార్తె సునీత వివాహం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన శుభకార్యంలో సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని నూతన వధూవరులు సునీత, మహేష్ యాదవ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరినీ కలిసి శుభాకాంక్షలు అందించారు. వారి వెంటా మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, బిక్షపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్,పట్టణ అధ్యక్షులు రాంబాబు, సుధాకర్ గంగరాజు,తోపాటు వెంపటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

కోదాడ టౌన్ మార్చి 16 ( ప్రజా జ్యోతి)
కోదాడ మండలం పరిధిలోని నల్ల బండ గూడెం, గుడి బండ, కపుగల్లు ఎర్రారం , గణపవరం గ్రామములో శనివారము ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంట టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 14 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు మండల వ్యాప్తంగా 5 బృందాలు గ్రామాలలో ఉన్న అన్ని



పశువులకు టీకాలు ఉచితంగా వెసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో 675 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు టీకాలు వేసిన తరువాత భారత్ పోర్టల్ లో రోజువారి టీకాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.పాడి రైతులందరూ,పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.సురేంద్ర మరియు పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు,ఖాన్,సాయి కృష్ణ,శ్రీను, శరత్, హుస్సేన్ రవి, గోపాల మిత్ర శ్రీను ప్రసాద్ రైతులు శ్రీకాకుళం శ్రీనివాస చారి, దేషగాని సైదులు,%ంఎ%. మస్తాన్. తదితరులు పాల్గొన్నారు

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదు... ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడ టౌన్ మార్చి 16 ( ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలో ద్విచక్ర వాహనాలకు రణగొండ ధనులు చేసే సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యంతో ఇబ్బంది పెడుతున్న యువకుల ద్విచక్ర వాహనాలను కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు. ఇట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి సైలెన్సర్లను తొలగించి వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు అత్యధిక శబ్దం ఇచ్చే సైలెన్సర్లను బిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి వాహనాలు నడిపే యువత లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం స్టేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి-ఎంఈవో బాలునాయక్

### -మార్చి18నుంచి మార్చి30వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు

నిడమనూరు,మార్చి16(ప్రజాజ్యోతి):
నిడమానూరు మండలం పదొవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎంఈవో బాలు నాయక్ తెలిపారు. మార్చి18 నుంచి మార్చి 30 తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. నిడమనూరు మండలంలో స్థానిక ఎంఈవో కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మండల విధ్యాధికారి లావూరి బాలునాయక్ మాట్లాడుతూ మార్చి18నుంచి మార్చి30వరకు వరకు ఉదయం 9:30 – మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.ఇందులో భాగంగా సామాన్యశాస్త్రం పరీక్షకు మాత్రం ఒక్కొక్క భాగం ప్రశ్నపత్రం ఫిజిక్స్(40మార్కులు), జీవశాస్త్రం(40మార్కులు)లకు కేటాయించారు.అదేవిధంగా పరీక్షా సమయం కూడా 1గం30నిమిషాలకు కుదింపు చేసినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి బాలునాయక్ పేర్కొన్నారు. మండలంలోని ఆదర్శపాఠశాలలో (170మంది ),ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్(60మంది), నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో (191మంది) విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.ఎస్ ఎస్ సి పరీక్షలను మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లతో పాటు ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు నియమించినట్లు నిడమనూరు ఎంఈవో లావూరి బాలు నాయక్ తెలిపారు.అదేవిధంగా పది పరీక్షాలకు సీసీ



కెమెరాలు అమర్చినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.అదేవిధంగా ఇన్విజిలేటర్ ఎవరు సెల్ ఫోన్లు తీసుకొని విధులకు హాజరు కాకూడదని ఎంఈవో లావూరి బాలునాయక్ సూచించారు. మండలంలో మొత్తం 421విద్యార్థులు ఎస్ఎస్ సి పరీక్షలకు హాజరవుతున్నారు .ముగ్గురు సూపరింటెండెంట్ లు, ముగ్గురు డిఫరెంట్ ఆఫీసర్ లు,22మంది ఇన్విజిలేటర్ లు పది పరీక్షా కేంద్రాలకు ఆఫీసర్లను నియామకం చేసినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా విధ్యార్థులు అర గంట ముందు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు .అనంతరం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో ,ముకుందాపురం జెడ్పిహెచ్ఎస్, నిడమనూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో పది పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. విధ్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని మండల విధ్యాధికారి లావూరి బాలునాయక్ ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించారు. వారివెంట చీఫ్ సూపరింటెండెంట్ లు రంజిత, నర్సిరెడ్డి, చంద్రయ్య ,ఉపాధ్యాయులు,తదితరులు ,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన.

### జాతీయ రహదారిపై బైఠాయించిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు.

ఆలేరు, మార్చి 16, (ప్రజాజ్యోతి):
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా ఈ డి అరెస్టు చేయడానికి నిరసిస్తూ శనివారం ఆలేరు పట్టణంలోని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా కవితలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కవితను విడుదల చేసేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ



అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పుట్ట మల్లేష్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు రాయపురం నరసింహులు, ఎర్ర దయామని, కందుల శ్రీకాంత్, మాజీ సర్పంచులు చింతకింది మురళి, బక్క రాంప్రసాద్, కోటగిరి పందరి, మాజీ ఎంపీటీసీలు బింగి రవి, మామిడాల ఆంజనేయులు, బాకీ ఆనందం, నాయకులు మా దాని ఫిలిప్స్, కొలుపుల హరినాథ్, కందుల రామన్న, కందుల శంకర్, పత్తి వెంకటేష్, కుండే సంపత్, జింకల రామకృష్ణ యాదవ్, పంతం కృష్ణ, కూతాటి అంజన్ కుమార్, నీలపల్లి కవిత, ఆలేటి అరుణ, మొరిగాడి సుజాత కటకం సునీత తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్



భువనగిరి,మార్చ్ 16 (ప్రజాజ్యోతి)
మాజీ కౌన్సిలర్ లయాక్ అహ్మద్,బీజేపీ,బి ఆర్ ఎస్ ఇద్దరు కలసి ఆడుతున్న, డ్రామా రాబోవు పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని, నోటిఫికేషన్ వెలువడే,ఒకరోజు ముందు ఎమ్మెల్సీ, కవితని అరెస్టు చేయడం,వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ బిజెపి కలిసి ఆడుతున్న నంగనాచి నాటకమని,మాజీ మునిసిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. లయిక్ అహ్మద్ మండి పడ్డారు.
ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసేది ఉంటే గతంలోనే కేసులు నమోదు చేసినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల ముందు కావాలని అరెస్టు చేశారని అన్నారు. అప్పుడు,అరెస్టు చేయకుండా ఎన్నికల,ముందు అరెస్టు చేయడంలో వీరి లోపాయికారి ఒప్పందం ప్రజలకు తెలుసని అన్నారు.ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర ఉందని బీజేపీ బి ఆర్ ఎస్ రెండు ఒక్కటే నని,సరిగ్గా పార్లమెంట్ ఎన్నికల సమయం లో ఓట్లు దండుకోవాలని చూస్తు న్నాయని ప్రజలు.ఎవ్వరు కూడా విశ్వసించరని కనుక కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేసిన భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## నూతన సీఐ ని కలిసిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు

తుంగతుర్తి,మార్చ్ 16 (ప్రజా జ్యోతి)
ఇటివల తుంగతుర్తి నూతన సీఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీను నాయక్ తో పాటు ఎస్సై



ఏడుకొండలు ను ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు జయపాల్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అయన వెంట అజ్మీర నారాయణ, కిట్టు నాయక్, లాలు నాయక్, మహేందర్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు.



ఆలేరు, మార్చి 16, (ప్రజా జ్యోతి):
మార్చి 16 అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆ సంఘం పట్టణ శాఖ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపు నూరి వీరేశం, పట్టణ అధ్యక్షుడు అయిత వెంకటేష్, మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, జిల్లా నాయకులు సముద్రాల సత్యం, గంప కృష్ణ, గందె అంజయ్య, సి సొల్లేటి ప్రకాష్, మంచన మల్లేశం, ఎర్రం బాలేష్, గంప శ్రీవేద్ తదితరులు న్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

నడిగూడెం ,మార్చి 16, ప్రజా జ్యోతి:
ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్ నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శనివారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది .విద్యార్థులు పలు రకాలైన ప్రోటీన్లు, విటమిన్లు బలవర్ధక ,ఆహార పదార్థాలను ఇంటి వద్దనే తయారు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తెచ్చిన ఆహార పదార్థాలను ఒక చోట ఏర్పాటు చేసి వాటి



ప్రాముఖ్యత గురించి పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన విద్యార్థులకు వివరించారు. పలు రకాల పిండి వంటలు స్వీట్స్ ,ఆహార పదార్థాలతో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థుల మధ్య సమైక్యత, స్నేహభావం పెంపొందించడంతోపాటు, ఆహార అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య ,సైదులు ,హర్ష, రమ్య, లక్ష్మి ,వైదేహి, హనీఫా, రజియా, మల్లికా ,ఉష ,మల్లిక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. 40 రకాల ఆహార పదార్థాలను ప్రదర్శనలో ఉంచారు.

## విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలి

### ఎస్ ఐ జి అజయ్ కుమార్

నడిగూడెం ,మార్చి 16 ,ప్రజా జ్యోతి:
ఈ నెల 18వ తేదీ నుండి జరిగే పదో తరగతి పరీక్షలను మంచిగా రాసి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఎస్ ఐ జి అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎనుగుల వినయ్, పందిటి నవీన్ కుమార్, ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష ప్యాడులను ఎస్సై చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు మీ తల్లిదండ్రులకు టీచర్స్ కు



మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీకళ ఏనుగుల వినయ్, పందిటి నవీన్ కుమార్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి

### కేంద్రం కక్ష సాధింపు చర్యలు చేస్తుంది

తుంగతుర్తి మార్చి 16 (ప్రజా జ్యోతి)
కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని తుంగతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు



సంస్థలను దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని రాజకీయంగా అణిచి వేసేందుకే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని ఆరోపించారు. అరెస్టులతో అక్రమ కేసుల బనాయింపులతో బీఆర్ఎస్ ను అడ్డుకోలేరని అన్నారు. తెలంగాణ కోసం ఉద్యమాలు పోరాటాలు చేసిన ఉద్యమకారులమని అక్రమ అరెస్టులతో పడేది లేదని రానున్న రోజుల్లో ఉవ్వెత్తుతున్న ఎగిసిపడుతూ బీఆర్ఎస్ ను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బర్ల సోమన్న, గోపగాని వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 10.000ఆర్థిక సహాయం అందజేసిన పోలిశెట్టి అనిల్

భువనగిరి,మార్చ్ 16 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలో అర్బన్ కాలనీ 1వ వార్డ్ కు చెందిన కీ”శే,బందెల,రెడ్డి అనారోగ్యంతో చనిపోవడం తో వారి కుటుంబ సభ్యులకు,పోలిశెట్టి ఫౌండేషన్ చైర్మన్ పోలిశెట్టి అనిల్ 10.000రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అర్బన్ కాలనీ లో ఎవ్వరు,చనిపోయిన కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి,వేల రూపాయలు ఇచ్చి వారికి అండగా నిలబడ్డ అనిల్,మరియు అతడి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని.మనసారా దీవించారు.ఈ కార్యక్రమం లో అభినేయ,మల్లేష్,పద్మ రావు శ్రీను,సాయి,తదితరులు పాల్గొన్నారు

## మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 16 :** ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేయటం హేమమైన చర్య అంటూ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూమారెడ్డి అన్నారు. శనివారం రెంజల్ తాహాసిల్దార్ కార్యాలయ చౌరస్తాలో రాస్తారోకోలు నిర్వహించి, ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత ఇంటిపై ఈడి అక్రమంగా దాడి చేసి, అక్రమంగా అరెస్టు చేయటం సరికాదన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం కేవలం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. వెంటనే బేశరత్తుగా ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలంటూ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆసాని అనిల్, రాఘవేందర్, కాశం సాయిలు, తాజా మాజీ ఉపసర్పంచ్ ఫిరోజ్, తిరుపతి రాము, భూమయ్య, గోపాల్ రెడ్డి, షబ్బీర్, రాజు, కురుమే సాయిలు, లక్ష్మణ్, ఇబ్రహీం, గంగారెడ్డి, లక్ష్మణ్, కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి

– ఎంపీవో శ్రీనివాస్



**నాగిరెడ్డిపేట్ మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** మండలంలోని జలాల్ పూర్ గ్రామపంచాయతీ రికార్డులను శనివారం మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సరఫరా చేసే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేసి ఆన్ లైన్ లో నమోదు చేసి ఇంటి పన్నులు పూర్తిచేయాలని కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.

## రాజంపేట నర్సరీని సందర్శించిన జడ్పీ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మీ





**రాజంపేట్ మార్చి 16(ప్రజాజ్యోతి ):** రాజంపేట మండల కేంద్రంలో గల నర్సరీనీ శనివారం జడ్పీ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 100 శాతం మొక్కలు బ్రతికే విధంగా చూసుకోవాలని, మొక్కలకు ప్రతిరోజు ఉదయం 8 గంటలలోపు అలాగే సాయంత్రం ఆరు గంటల తర్వాత నీళ్లు పట్టాల్సిందిగా సూచించారు. మండలంలో మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో వందరోజులు పని కల్పించినవారికి పేమెంట్స్ త్వరగా అందించాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశం, ఏపీఓ వినోద్, సీనియర్ ఆసిటెంట్ సూర్య, టైపిస్ట్ వేణుగోపాల్, ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# 18 నుంచి పది పరీక్షలు..

– పదవ పరీక్షలకు సర్వ సిద్ధం

– పరీక్షల కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం

– మండల విద్యాధికారి వెంకటేశం





**నాగిరెడ్డిపేట మార్చి 16(ప్రజా జ్యోతి)** ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు శనివారం మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్విజిలేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలని, అత్యంత అప్రమత్తంగా ఉండి ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్ లకు సూచించారు. మండలంలో రెండు సెంటర్లను ఏర్పాటు చేశామని ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులను 8.45 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, పరీక్ష సమయం పూర్తయిన తరువాతే బయటకు పంపుతామని ఆయన స్పష్టం చేశారు. నిర్ణీత సమయంకన్నా ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా.. కేంద్రంలోకి అనుమతించేది లేదని తెలిపారు అనంతరం రెండు సెంటర్లలో హాల్ టికెట్ల నెంబరు వేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్ష రాసే విద్యార్థులు, పరీక్షల విధుల్లో ఉన్నవారు మినహా ఇతర వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. కావున విద్యార్థులు పరీక్షలకు సంబంధించిన పలు సామాగ్రిని తీసుకొని సమయానుసారం పరీక్షలకు హాజరు కావాలన్నారు.. ఈ కార్యక్రమంలో సిఎస్, డివోలు, ఇన్విజిలేటర్లు, సీఆర్పీ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** బిబిపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎంఎంయు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ సహకారంతో శనివారం రోజున గ్రామ చావిడి వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్ గౌడ్ , ఎంపిడివో, గ్రామ ప్రత్యేకాధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ తో కలిసి ప్రారంభించారు ఇట్టి వైద్య శిబిరంలో హెల్త్ కో ఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్ 128 మందిని పరీక్షించి ఈసిజి, బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి 57 రోగాల నిర్ధారణ కొరకు రక్త పరీక్షల నమూనాలు సేకరించి అందరికి మాత్రలు అందించారు ఈ సంధర్భంగా జిల్లా వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు శిబిరంలో సేకరించిన రక్త పరీక్షల ఫలితాలు రిజిస్టర్ చేసుకున్న మొబైల్ నంబర్ కు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దస్తిరాం, డివిజన్ మెంబర్ వినోద్ కుమార్, మండల చైర్మన్ నాగేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, వైస్ చైర్మన్ స్వామి, హెల్త్ సూపర్ వైజర్ ప్రభావతి, ఎంఎల్.హెచ్.పి జ్యోత్స్న, సుజాత, ఎఎన్ఎం లు శ్రీలత, లక్ష్మి, సుధారాణి, ఆశా వర్కర్లు మంజుల, వెంకటలక్ష్మి, బుజ్జమ్మ, రాజమణి, సుగుణ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్ అభ్యర్థిని సన్మానించిన జెడ్పీటీసీ



**నాగిరెడ్డిపేట మార్చి 15(ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు నియమించిన సందర్భంగా హైదరాబాదు బంజారాహిల్స్ లోని అయన నివాసంలో నాగిరెడ్డిపేట్ మండల జడ్పిటిసి, రాష్ట్ర జడ్పిటిసిల ఫోరం ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా తనవంతు ఎన్నికల్లో ఎక్కడైనా వెళ్లి ప్రచారం చేసి కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సురేందర్ గౌడ్ నియామకం

**నాగిరెడ్డి పేట్ మార్చి 16(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా గోలిలింగాల గ్రామానికి చెందిన సురేందర్ గౌడ్ నియామకం అయినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాగిరెడ్డిపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వున్న నేను నా పైన నమ్మకం వుంచి నన్ను ఎల్లారెడ్డి నియోజకక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కీ కృతజ్ఞతలు తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రతి పేద ప్రజలకు అందేలా కృషి చేస్తానని తెలిపారు.



## ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

– జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 16.** పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నోడల్ అధికారుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లఘనల పై తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారులతో సమీక్షించారు. పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంతా భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, మన పారదర్శకత ప్రతి అంశంలో స్పష్టంగా కనిపించాలని , ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. గోడలపై ఉన్న రాజకీయ పార్టీల వాల్ పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో రాజకీయ నాయకులు ఫోటోలు, క్యాలెండర్లు తక్షణమే తొలగించాలని తెలిపారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు కప్పి ఉంచాలని కోరారు. మున్సిపల్, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీను గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సి-విజల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. న్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు రాజారాం, బావయ్య, మురళీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్, రఘునాథ్, ఏవో మసూర్ అహ్మద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పుస్తె మెట్టెల్ అందజేత

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 16.** మండలం. శనివారం ఘనపూర్ (ఎం) గ్రామానికి చెందిన సుద్దాల హనుమాన్లు కుమార్తె వివాహానికి శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముత్యాల నరసింహారెడ్డి పుస్తె మేట్టలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నిరుపేద అమ్మాయికి పుస్తే మట్టెలు ఇచ్చినటువంటి నరసింహారెడ్డి కి గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెంజారం నవీన్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ ధర్మాజీ కిషన్ గౌడ్ రాజిరెడ్డి సంతోష్ రెడ్డి అమ్మాయి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## శివ మల్హార్ వైన్స్‌ను తనిఖీ చేసిన ఎక్సైజ్ పోలీసులు



**బిచ్కుంద మార్చ్ 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో శివ మల్హార్ వైన్స్ షాపును బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం వైన్స్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్ ను షాప్ లో ఉన్న మద్యాన్ని పరిశీలించారు. మద్యం రేట్లను వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విధించిన విధివిధానాలకు అనుకులంగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. వైన్స్ షాప్ యజమానులు ఖచ్చితంగా సమయపాల పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సర్సైస్ సత్యనారాయణ తో పాటు ఎక్సైజ్ ఎస్సై నగేష్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రూర్ నూతన ఎస్సైగా భాద్యతలు స్వీకరించిన జి అప్పారావు




**రుద్రూర్, మార్చ్ 16 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా జి. అప్పారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ 5 వ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయ్యి రుద్రూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇంతకు ముందు పనిచేసిన ఎస్సై మహేందర్ గ్రూప్ -1 ప్రిపరేషన్ కొరకై లాంగ్ లీవ్ లో వెళ్లి నందున నూతన ఎస్సై నియామకమయ్యారు..

## రేపే పదవ తరగతి పరీక్షలు




**రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 16 :** రేపే పదవ తరగతి పరీక్షలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. సోమవారం నుండి మార్చ్ 30 తేదీ వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ మోడల్ స్కూల్ లో దూపల్లి, కూనేపల్లి, వీరన్న గుట్ట, రెంజల్, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు 217 మంది పరీక్షలను రాయనున్నారు. అలాగే రెండవ సెంటర్ అయినటువంటి నీలా ఉన్నత పాఠశాలలో కందకుర్తి, తాడిబిలోలి, నీలా చెందిన పాఠశాలకు చెందిన విద్యార్థులు 121 మంది పరీక్షాను రాయునట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్సి కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

– రుద్రూర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**రుద్రూర్, మార్చ్ 16 (ప్రభ న్యూస్) :** ఎమ్మెల్సీ కవితను లిక్కర్ స్కామ్ లో అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును నిరసిస్తూ శనివారం బీఆర్ ఎస్ శ్రేణులు రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సి కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం ఇది సరియైన పద్ధతి కాదన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నారోజీ గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, ప్రధాన కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ




**పిట్లం ప్రజా జ్యోతి మార్చ్ 16** పిట్లం మండల కేంద్రంలో లయన్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్, పెన్సిల్, స్కేల్స్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ కిషన్ అద్యక్షులు వీటిని అందించారు. మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని తెటలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కిషన్, కోశాధికారి కాశిరెడ్డి, సెక్రెటరీ యూసఫ్, వేణు గోపాల్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# గౌడ సంఘం కమిటీని తిరస్కరించే హక్కు మీకు లేదు

* సొంత లబ్ధి కోసమే అడుతున్నా మీ నాటకాలు



**కొమురవెల్లి, మార్చి 16, (ప్రజాజ్యోతి):** 43 మందితో ఏర్పాటు చేసుకున్న నూతన కమిటే కొనసాగుతుంది. కొమురవెల్లి మండల కేంద్రంలోని గౌడ కులస్తులు మొత్తం 65 మంది సభ్యులు టి ఎఫ్ టి 43 లైసెన్స్ లు కలిగి ఉన్నవారు ఇది సొసైటీ కి సంబంధించింది కాదు ఇందులోభాగంగా 43 మంది సభ్యులతో నూతనంగా కమిటీ ఏర్పాటు చేసుకోబడినది 43 మంది గౌడ కుల సభ్యుల సమక్షంలో ఏక అబిప్రాయంతో అధ్యక్షున్నీ ఉపాధ్యక్షున్ని ప్రధాన కార్యదర్శి కోశాధికారి కార్యదర్శులను ఎన్నుకోబడ్డారు మండల కేంద్రంలోని గురువారం రోజున ఎన్నుకోబడిన ఈ గౌడ కులస్తుల అధ్యక్ష పదవి చెల్లనేరాదు అని చెప్పడానికి మీకు ఏలాంటి హక్కు లేదు అని 43 మంది సభ్యులు 22 మంది సభ్యులను హెచ్చరిస్తున్నారు శనివారం రోజు మండలకేంద్రలోని ఏర్పాటు చేసుకున్న నూతన కమిటీ సభ్యులు మరియు అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి గ్రామంలో గౌడ కులస్తులు మొత్తం 65 మంది ఉన్నారు వీరిలో 43 టి ఎ ఫ్టి లైసెన్స్ లు కలిగి ఉన్నరూ ఇందులో కొంతమంది సభ్యులు వారి సొంత లబ్ధి పొందడం కోసం కుల సభ్యులను తప్పు తొవ్వ పట్టిస్తు కులానికి నష్టం కలిగించే ఆలోచన తప్ప కులం అభివృద్ధి చెందాలని ఎలాంటి ఆలోచన లేకుండా చూస్తున్నారు ఈ కారణంగానే 43 మంది కుల సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు గత రెండు నెలల క్రితం కొమురవెల్లి గ్రామములో సర్వే నెంబర్ 133/బి 31-3/1 133/ఏ -/1 133/a తదితర లో ముస్లిం సోదరులకు చెందిన నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి అందులో సుమారు 400 తాడిచెట్లు కలిగి ఉన్నాయి ఆ స్థలం యజమాని దారుడు గౌడ కులస్తుల వద్దకు వచ్చి 400 వందల తడి చెట్లు కలిగి ఉన్నందున ఆ స్థలం మీరే కొనుగోలు చేసుకోవలని అనడంతో మేము అందరం కలిసి కొనుగోలు చేస్తాము అని చెప్పినప్పటికీ కూడా వినిపించికోకుండా కొంత మంది సభ్యులు ముస్లిం సోదరుల వద్దకు వెళ్లి మా కులం కోసమే కొంటున్నాము అని మేమె కులం పెద్దమనుషులం అని మాయ మాటలు చెప్పి కులాన్ని మోసాగించే విధంగా వారి సొంత లబ్ది కోసం కులం సంగం కోసం కాకుండా వారి పేరున బాండ్ పేపర్ రాసుకొని కులానికే ఇస్తున్నామని మాయ మాటలతో భూమి యజమానిని నమ్మించి 51 లక్ష రూపాయలకు ఎకరం చొప్పున కొనుగోలు చేసినట్టు లిఖిత పూర్వకంగా రాసుకొని ఇతర రియల్టర్లతో కుమ్మక్కు అయి 62 లక్షలకు బేరం ఆడి వారి వద్ద నుండి డబ్బులు తీసుకొని వచ్చి భూమి యజమానుదారునికి ఇచ్చినారు అని మాకు సమా చారం అందడంతో 43 మంది సభ్యులము ఆ భూమి యజమాని దగ్గరికి వెళ్లి మా కులానికి వర్తించే విధంగా మా ఉపాధి కోల్పోతుందని వారితో ప్రాధేయపడ్డాం మా మాట పట్టించుకోవద్దని ముస్లిం సోదరులకు బెదిరింపులకు గురి చేసి కొంతమంది నాయకులతో కలిసి ఈ నాటకం ఆడినారు వీరి ఒంటెద్దు పోకడ వీరి ఆగడాలు వీరి ప్రవర్తన నచ్చకపోవడంతోనే 43 మంది సభ్యులు పక్కకు జరిగి నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నాం అధిక సభ్యులతో 43 మంది కమిటీ ఏర్పాటు చేసుకున్న ఆ కమిటీని చెల్లె నెరదు అని చెప్పడానికి మీ22 మంది సబ్యులకు ఎలాంటి హక్కు లేదు అని హెచ్చరిస్తున్నాము అని అన్నారు ఇప్పటికైనా ఈ మాయ మాటలు మీ ప్రవర్తనలు మార్చుకోవాలని ముక్తకంఠంతో 43 మంది సభ్యులు 22 మంది సభ్యులను హెచ్చరిస్తున్నారు కులం పేరు చెప్పుకొని ఇప్పటివరకు చాలా చోట్ల చలామణి చేసినారు ఇకపై మీ ఆటలు సాగవు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 43 మంది గౌడ కుల సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బొడ్మట్ పల్లి లో శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల యొక్క తల్లులను స్వయం సహాయక సంఘాల కు చెందిన వారిని ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమీటీ చైర్ పర్సన్ గా గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు గా ఉన్న కొటంగారి యాదమ్మ, కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత వ్యవహరిస్తారు.కమిటి సభ్యులు గా అలియా బేగం,లక్ష్మి, సంతోష,సునంద, బుజ్జి బాయి,ఈశ్వరమ్మ,సంధ్య, మాధవి,కవిత,శోభ,సరోజ,మంజుల ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు పిచ్చయ్య,రాజేశ్వర్, ఇందిరా, శివశంకర్,రాణి, పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

* జహీరాబాద్ ఎంపీ బీ బి పాటిల్
* బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరిన పలువురు తాజా మాజీ సర్పంచ్‌లు.



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట్... భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి.. ఎంపీ బీబీ పాటిల్ అన్నారు.. శనివారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో పెద్ద శంకరంపేట మండలం బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొట్టి ముక్కుల.. మాడ్ చెట్ పల్లి.. లక్ష్మిపూర్ ఇసుకపాయల తాండ.. కట్టెల వెంకటాపూర్ గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు .. పలువురు నాయకులు ఉదయశ్రీ సూర్యప్రకాష్.. రమ్య అశోక్.. కవిత రమేష్.. వడితే సుభాష్.. భాను.. కొత్తపేట తాజా మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం.. గొట్టిముక్కుల మాజీ సర్పంచ్ రుద్ర గంగారాం.. మార్చేపల్లి మాజీ ఎంపిటిసి నర్సింలు తో పాటు పలువురు నాయకులు బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 400కు పైగా పార్లమెంట్ స్థానాలను గెలుచుకొని కేంద్రంలో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. యువకులు మహిళలు.. అధిక సంఖ్యలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి గెలవడం ఖాయం అన్నారు.. గ్రామాలలో బూత్ స్థాయి వరకు కార్యకర్తలు నాయకులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ .. పత్రీ రామకృష్ణ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

* నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి.. మర్చంట్ పల్లి పెద్ద శంకరంపేట లోని పలు విధులలో సీసీ రోడ్డు నిర్మాణాలకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని వంద రోజుల పాలనలో ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశామన్నారు.. ప్రజా పాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు.. మాజీ జెడ్పిటిసి ఇందిరా సురేందర్ రెడ్డి.. నాయకులు అలుగుల సత్యనారాయణ, నారా గౌడ్, ఆర్యన్ సంతోష్ కుమార్, రాజేందర్ గౌడ్.. పెరుమాండ్ల గౌడ్. దాచా సంగమేశ్వర్. దేవేందర్. గంగారెడ్డి.. పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు భాను గౌడ్, హరికిషన్.. ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి16** లోకసభ ఎన్నికల దృశ్య కౌడిపల్లి మండలం లోని పలు గ్రామాల్లో శనివారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మండలంలోని కౌడిపల్లి, వెల్మ కన్నె, తిమ్మాపూర్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో ప్రజలందరూ ఎలాంటి భయాందోళన లేకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా ఉండేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు నర్సాపూర్ సిఐ తెలిపారు. ఫ్లాగ్ మార్చ్ లో కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది భాగయ్య, భద్రత బలగాలు ఉన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం



* సిద్దిపేట లో ఎమ్మెల్సీ కవిత
* అరెస్ట్‌కు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** ఎమ్మెల్సీ కవిత అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అక్రమ అరెస్ట్ అని బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు లు మండిపడ్డారు.అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తూ శనివారం సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తా లో బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు.భారీ బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి, మోడీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్బంగా జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి , సీనియర్ నాయకులు పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, వంగ నాగి రెడ్డి, ఐదు మండలల ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు.. కవిత అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని,బిజెపిలో చేరితే అన్ని కేసులు మాయమవుతాయి బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే లేని కేసులు నమోదవుతాయి వారు మండిపడ్డారు.ఈడి, సిబిఐ కేసులున్న కరుడుగట్టిన నేరస్తులెందరినో బిజెపి ప్రభుత్వం వదిలేసింది అని కేసులున్న వారు, మర్డర్ కేసులున్న వారు బిజెపి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారన్నారు..ఏ నేరం నిరూపణ కాకున్నా సరే, కవితను అరెస్టు చేశారని, విచారణకు కవిత అన్ని విధాలా సహకరించారు. ఫోన్లు ఇవ్వమన్నా ఇచ్చి వచ్చారని చెప్పారు. ఓవైపు కవిత పిటిషన్ సుప్రీం విచారణలో ఉందిఅందులో ఏ నిర్ణయమూ ఇంకా వెలువడలేదు ఆయినా సరే, అరెస్టు చేయడం దుర్మార్గం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడంలో మోది అన్ని హద్దులు చెరిపేశారన్నారు.పార్లమెంటు ఎన్నికల ముందు కవితను అరెస్టు చేయడం ద్వారా బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థయిర్యం దెబ్బతీయాలని చూస్తున్నారని నోటిఫికేషన్ ఇచ్చే ఒకరోజు ముందు అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని వారు కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కవితను అరెస్టు చేయాలని రాష్ట్ర బిజెపి నాయకులు చేసిన డిమాండ్‌కు ఇడి స్పందించడం ఏమిటి?.ఈడి, సిబిఐలను బిజెపి నడుపుతుందా? అవి స్వతంత్ర సంస్థలా? అని ఏద్దేవా చేశారు.. బి ఆర్ ఎస్ పార్టీ కి అరెస్ట్ లు ఉద్యమాలు కొత్త కాదు అని, మాది పోరాడే గుణం ఉన్న పార్టీ. ఇలాంటి బెదిరింపులకు భయపడమని స్పష్టం చేశారు.. న్యాయ పరంగా పోరాటం చేస్తాం..అన్నారు ప్రజల తరుపున మా పార్టీ పోరాటం కొనసాగుతుంది.అన్నారు నరేంద్రమోది, రేవంత్ రెడ్డి కలిసి ఈ కుట్ర చేశారు.బిజెపి, కాంగ్రెస్ ఒక్కటై బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బి ఆర్ పార్టీ ప్రజాప్రతినిధులు, విద్యార్థి యువజన మహిళా ఇతర అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షునిగా వడ్లకొండ రవీందర్ గౌడ్

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** ఐఎన్టీయుసీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన వడ్లకొండ రవీందర్ గౌడ్ ను నియమిస్తూ తెలంగాణ ఐఎన్టీయుసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్ష పదవి స్వీకరించటం సంతోషంగా ఉందని, కార్మిక కుటుంబం నుండి వచ్చిన తనను పార్టీ అధిష్టానం గుర్తించి ఈ అవకాశం కల్పించినందుకు సంతోషం గా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం వల్ల తనకి గుర్తింపు వచ్చిందన్నారు. ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్, శ్రీమతి కొండా సురేఖ, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (ఎస్సీ సెల్) కొండపాక విజయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కార్మికుల పాత్ర అత్యంత క్రియాశీలకంగా ఉండబోతుం దని రవీందర్ గౌడ్ అన్నారు.



# గౌడ సంఘం జిల్లా కార్యదర్శిగా పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్



**ప్రజా జ్యోతి సిద్దిపేట కొండపాక:** తెలంగాణ గౌడ, కల్లుగీత వృత్తిదారుల సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా కొండపా క మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మి కుల సమస్యలపై ముందుండి పోరాడుతానని తెలిపారు. సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని, కల్లుగీత వృత్తి పరిరక్షణకై పాటుపడతానని, గౌడన్నలను చైతన్య పరచడానికి అనునిత్యం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ కి ఈ సం దర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బా ల చందర్, భాస్కర్ గౌడ్, పాశం శివ పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ టికెట్ కొమ్మూరికే కేటాయించాలి

**చేర్యాల ప్రజాజ్యోతి :** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కే కేటాయించాలని కోరుతూ శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాల కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఇప్పటివరకు జనగామ ప్రాంతానికి చెందిన నాయకులకు టికెట్ కేటాయించలేదని ఇప్పుడు ఈ ప్రాంత వాసి రాజకీయంగా ఎంతో అనుభవం ఉండి మొదటి నుండి ఉద్యమంలో పనిచేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న జనగామ ప్రాంత వాసి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ టికెట్ గనక కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ఇస్తే జనగామ నియోజకవర్గంలో 50 వేల ఓట్ల మెజార్టీ సాధించి తీరుతామని మా ప్రాంత వాసుల అవసరాలను మా బాధలను అర్థం చేసుకునే నాయకుడికి టికెట్ ఇస్తే మా ప్రాంతానికి న్యాయం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో మద్దూరు జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి కొమురవెల్లి ఎంపీటీసీ కవిత కనకరాజ్ ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ రమణారెడ్డి కొమురెల్లి దేవస్థానం చైర్మన్ పర్పాటకం లక్ష్మిరెడ్డి కొమురవెల్లి మండల నాయకులు మహాదేవుని శ్రీనివాస్ కొమ్ము రవి బెక్కల్ దేవస్థానం చైర్మన్ చొప్పరి మల్లేశం జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ అయినాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య మాజీ సర్పంచ్ కామెడీ జీవన్ రెడ్డి జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి జంగాన్ని రవి సార్ల లింగం కొలుపుల యాదగిరి కంకణాల ప్రవీణ్ అర్ ప్రభాకర్ ఏర్పుల కృష్ణ చింతల కృష్ణ పుట్ట రమేష్ బంగారం సాగర్ దాసరి కిషోర్ ములుగు చంద్రమౌళి మల్లం శేఖర్ బైరి శ్రీనివాస్ నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు ..పిల్లల పట్ల అశ్రద్ధ వహించరాదు

* చిల్వేర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు మహిపాల్ రెడ్డి



**అల్లాదుర్గం మార్చ్ 16 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు, తల్లి దండ్రులు, పిల్లలకు ఒంటి పూట బడులు ప్రారంభమయ్యాయి. కావున పిల్లల తల్లి దం డ్రులు,పిల్లల పట్ల అశ్రద్ధ వహించరాదని,పిల్లలు స్కూల్ నుం చి రాగానే చెరువులు, కాల్వలు, వాగుల్లో ఈతకు వెళ్తుంటారు. ఈత సరదా ప్రాణాల మీదికి తెస్తుంది. అధికంగా గ్రామీణ ప్రాం తాల్లో ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగు తున్నాయాయి,కావున తల్లిదండ్రులు పిల్లల పై దృష్టి సాధిం చాలని ఆయన అన్నారు.

## మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి

* మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్



**శివంపేట ప్రజా జ్యోతి:** శివంపేట్ మండలం పాంబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్స్,ఇతర సామగ్రిని అందజేసిన శివంపేట్ మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నె శ్రీనివాస్ ముదిరాజ్, వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు యువతీ యువకుల జీవితాలకు దిక్సూచి లాంటిదని మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పరీక్షలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని,ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థినిలను ఉదేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు మైసయ్య,యుత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింహ చారి,ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి,ఒబిసెల్ అధ్యక్షులు క్రిష్ణ, గ్రామ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు జవిధ్ బాషా,సీనియర్ నాయకులు గౌరయ్య, మల్లయ్య,గ్రామ పంచాయతీ సెక్రటరీ నవీన్, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు మోహన్ రావు ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు అడ్డుకున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి16** కొట్టాల గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించడానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డిని ప్రారంభించకుండా బిఆర్ఎస్, బిజెపి నాయకులు శనివారం అడ్డుకున్నారు. ప్రభుత్వ అధికారులు లేకుండా ఓటమి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజిరెడ్డితో ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి ఏ ఒక్కరు లేకుండా ప్రారంభించడం సరైనది కాదని టీఆర్ఎస్, బిజెపి నాయకులు రెండు గంటలపాటు గొడవకు దిగారు. అధికారంలో లేని రాజిరెడ్డికి సిసి రోడ్లు ప్రారంభించడానికి ఏమైనా జీవో కాపీ ఉందా అంటూ అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి గొడవ జరుగుతుండగానే సిసి రోడ్డు నిర్మాణం కు కొబ్బరికాయ కొట్టి వెళ్లిపోయారు. గ్రామస్తులకు బిఆర్ఎస్, బిజెపి నాయకులకు రెండు గంటల పాటు గొడవ జరిగింది. ఎస్సీ కాలనీ అభివృద్ధి చెంద వద్దనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎస్సీలమని చిన్న చూపు ఎందుకు మాపై కక్ష కట్టారా అని ఎస్సీ కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులను నిలదీశారు. బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళ ఇంట్లో ఎవరిని అడగకుండానే ఇష్టం వచ్చినట్లు రోడ్లు వేసుకొని పెత్తనం చెలాయించారని ఎస్సీ ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు మధ్య గొడవ జరిగింది. ఏది ఏమైనా రోడ్డు పనులు అడ్డుకుంటే సహించేది లేదని ఎస్సి కాలనీ ప్రజలు ఆరోపించారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ

-యువత సేవా భావంతో మెలగాలి
-కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి
- జడ్పిటిసి గౌడి మంజుల

తాండూర్ మార్చి 16 ప్రజా జ్యోతి : తాండూరు మండలం చెంగోలు గ్రామంలోని శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు జి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి, తాండూర్ జెడ్పిటిసి గౌడి మంజుల హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు యువజన సంఘం గా ఏర్పడిన నాటినుండి ప్రతి



ఒక్కరు సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చదువుతోపాటు వివిధ రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా ఉండాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ యంపిటిసి గౌడి వెంకటేశం,విజయ్ కుమార్,శివాజీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు శశి కాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేష్, జెయింట్ సెక్రటరీ కిషోర్,రాఘవేందర్, మనికిరణ్ గౌడ్, కే నరేష్, వి నరేష్, యువజన సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

– పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఏంఈవో

తాదూర్ మార్చ్ 16 ప్రజా జ్యోతి: ఈ నెల 18 నుంచి జరుగాల్సిన పది పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను తాండూర్ మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ పరిశీలించారు. మొత్తం 14 పరీక్ష కేంద్రాలకు గాను రెగ్యులర్ కేంద్రాలు 10, మున్సిపల్ పరిధిలో 8, గ్రామీణ ప్రాంతంలో 2, ప్రైవేట్ పాఠశాలు 4 కేంద్రాలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులలో బాలురు 1172 మంది విద్యార్థులు కాగా బాలికలు 1244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## రేపటి నుంచి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 16(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభం కాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నారాయరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



పదవ తరగతి పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 80 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 9:30 గంటలకు నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 5 నిమిషాలు ఆలస్యంగా అనగా ఉదయం 9.35 నిమిషాల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడతారని, విద్యార్థులందరు తమ హాల్ టికెట్లు సరిచూసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులందరు పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందుగానే సందర్శించి ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష రాసేందుకు అన్ని పరీక్ష కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులంరు కూడా వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిందిగా ఆయన తెలిపారు.విద్యార్థులు, పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు, సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో , పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా ఆయన పేర్కొన్నారు.

ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని 08416 – 235245 ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు. పరీక్షలకు బాలురు 6,913, బాలికలు 6,499 మొత్తం 13,412 మంది విద్యార్థులు హాజరు కావడం జరుగుతుందని పేర్కొన్నారు.

## చెరువు తూము తీసే నాథుడే లేడా?

ఎండి పోతున్న వరి చేనులు...
–అన్నదాతల ఆర్తనాదాలు.

పరిగి, మార్చి 16 : (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువు ఆయకట్టు పరిధిలో 300 ల ఎకరాల వరి పంట సాగు చేస్తున్నారు. వరి నాట్లు వేసి నెల రోజులు అవుతుంది. కానీ కొందరు రాజకీయ నాయకులు తమ మాట చెల్లబాటు కోసం ఇరిగేషన్ అధికారులను ఆపినట్లు, మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా తూము ఎలతీస్తావు అని, మా తీర్మనం లేకుండా నీటిని ఎల విడుదల చేస్తున్నావు అనడంతో ఇరిగేషన్ అధికారులు తూము తీయడానికి భయపడి నీటిని సక్రమముగా విడుదల చేయకపోవడం వలన పంటలకు సాగునీరు అందక 15 రోజుల నుండి పంటలు మొత్తము ఎండి పోయే దశకు చేరుకోవడంతో రైతులు వాపోతన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు వున్నందున వారి అనుమతి వుంటే చాలు అని, ఇప్పటి కైన సంభందిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని వెంటనే నీటిని విడుదల చేయాలని జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తరపున ఎస్.ఎస్.యం హూస్సైని జిల్లా అధికారులను కోరారు.



## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు సహకరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 16(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించే క్రమంలో అనుమతులు పొందాలని తెలిపారు. సి.విజిల్ ద్వారా ప్రజలు ఫిర్యాదులు స్వీకరించి తదనుగుణంగా సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఇప్పటికే అకౌంట్స్, ఎస్ఎస్టి, విఎస్టి, విధిని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సిద్ధం చేశామని ఆయన తెలిపారు.

జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, శాంతి భద్రతలను కాపాడే దిశగా శాఖా పరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సరిహద్దులో 7 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరాన్ని బట్టి పెంచుకుంతమన్నారు. ఇప్పటికే 208 లైసెన్స్ ఆర్మ్స్ డిపాజిట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రెస్ మీట్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఆర్డీవోలు శ్రీనివాస్ రావు, ఎం.వాసు చంద్ర లు ఉన్నారు.

## నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ 'మస్తీ' ఆవిష్కరణ

శేరిలింగంపల్లి,మార్చి16(ప్రజాజ్యోతి): నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ'ని బంజారాహిల్స్ లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి,ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్,ఐటీ %ꠣ% కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్



%ꠣ% తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణా ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంచనంగా ప్రారంభించారు.ఎం ఏ ఎస్ టీ ఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్,సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (సంగీతం, కళలు,సైన్స్,టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం.ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్,ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్,సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్పన్ బచావో ఆందోళన్కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా,ఫుడ్4థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు.యశోద ఫౌండేషన్ తలపెట్టిన ఈ 'మస్తీ'నిరుపేద పిల్లల ఉన్నతికి తోడ్పడనుంది. పైలట్ ప్రాజెక్టుగా ఉన్న ఈ మస్తీ సెంటర్ల నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. మస్తీ సెంటర్లు ఏ విధంగా తమ ఉన్నతికి తోడ్పడుతున్నాయో వివరించారు.ఈ కార్యక్రమం మస్తీ పరిధిని విస్తరించడానికి ఉద్దేశించినది. భారతదేశ యువతకు సాధికారత, స్ఫూర్తిని అందించడానికి విస్తృత కమ్యూనిటీ మద్దతును ఆహ్వానిస్తుంది.ఈ సందర్భంగా ప్రోఆర్చ్ సీఈవో %ꠣ% యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ కావేటి మాట్లాడుతూ మస్తీని ప్రారంభించడం అంటే కేవలం ఒక ప్రోగ్రామ్ను ప్రారంభించడం కాదని, దేశంలోని నిరుపేద పిల్లల జీవితాలను మార్చడానికి ఒక ఉద్యమాన్ని లేవదీస్తున్నామని చెప్పారు.సంగీతం, కళలు,సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సంపూర్ణ అభ్యాస అనుభవాల ద్వారా ఈ యువ మనస్సుల విస్తారమైన సామర్థ్యాన్ని అన్లాక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఎవరైనా వారి నేపథ్యంతో సంబంధం లేకుండా గొప్ప భవిష్యత్తును సృష్టించే దిశగా ఇది ఒక ముందడుగు అన్నారు.నెక్స్ట్ జనరేషన్ లీడర్స్, ఆవిష్కర్తలు, చేంజ్ మేకర్స్ని ప్రోత్సహించడానికి ఈ ప్రయాణంలో మాతో కలిసి రావాలన్నారు.ఈ ఫౌండేషన్ ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్ను దిశ అని పిలుస్తారు. దిశ అంటే 'కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్స్'.అణగారిన వర్గాల పిల్లలకు ప్రత్యేకమైన, సురక్షితమైన అభ్యాస స్థలాలను అందించడంతో పాటు అవసరమైన పిల్లలకు స్పాన్సర్షిప్ అందించడంపై దిశా దృష్టి సారిస్తుంది. కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్లు (సీఎల్సీలు) పిల్లల పాఠశాల విద్యను పెంపొందించడం ద్వారా,ఉన్నత విద్య, భవిష్యత్తు వృత్తి కోసం వారిని సిద్ధం చేయడానికి ఇప్పటికే ఉన్న ఏవైనా అభ్యాస అంతరాలను తగ్గించడంలో సహాయం చేస్తారు.విద్యావేత్తలతో పాటు కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్స్ జీవిత నైపుణ్యాలు, కెరీర్ అన్వేషణ, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ నైపుణ్యాలు, పాఠ్యేతర కార్యకలాపాలు అయిన క్రీడలు, పఠనం, సంగీతం, కళ, ఆరోగ్యం, సైన్స్ వర్క్షాప్లు తదితర వాటిపై దృష్టి పెడతాయి.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన బితహశీల్దార్, ఎంఈఓ

బిబషీరాబాద్ లో03 కేంద్రాలు
బిహాజరుకానున్న 508 మంది విద్యార్థులు

బషీరాబాద్ మార్చి 16 ప్రజా జ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు 18వ తారీకు నుంచి టెన్త్ క్లాస్ పరీక్షలు ప్రారంభం దృష్టిలో ఉంచుకొని అధికారులు మూడు పరీక్ష కేంద్రాలను జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్, బాలురు59,



బాలికలు111, మొత్తం170 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ స్కూల్, బాలురు 95, బాలికలు 63, మొత్తం 158 మంది విద్యార్థులు,మోడల్ స్కూల్, బాయ్స్ 82, బాలికలు, 98, మొత్తం 180 మంది విద్యార్థులు మొత్తం మూడు సెంటర్లు కలిసి బాలురు 236, బాలికలు 272 , మొత్తం 508 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు ఇట్టి పరీక్ష కేంద్రాలను బషీరాబాద్ తాహశీల్దార్ వెంకటేశం, మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు, త్రాగునీరు, విద్యుత్ వైద సేవలు అందుబాటులో ఉంటాయని, మరియు ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని టెన్త్ క్లాస్ విద్యార్థులు ఎటువంటి టెన్షన్ లేకుండాలేకుండా మంచిగా పరీక్షలు రాసి బషీరాబాద్ మండలానికి మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు,పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగినది పేర్కొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వర్యం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీను నాయక్

నందిగామ, మార్చి 16(ప్రజాజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తోందని%ꠣ%ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. జిల్లేడు చౌదర్ గూడెం మండల పరిధిలోని లాల్ పహాడ్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి పనులను శనివారం పరిశీలించి పనుల గురించి కూలీలతో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని . పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ నిధులను వెంటనే విడుదల చేసి కూలీలకు వారం వారం పే స్లిప్పులను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మెడికల్ కిట్టు మంచినీటి వసతి కల్పించాలన్నారు.. సమ్మర్ అలవెన్స్ ఇచ్చి, ఒక పూట మాత్రమే పనిచేసే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. కనీస పని దినాలు 200 రోజులు తగ్గకుండా ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీల కు రోజు కూలి లి 800 ఇచ్చి మెజర్మెంట్ లేకుండా చేయాలన్నారు ఉపాధి పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం కూడా పూర్తిగా దెబ్బతిందని.. ఈ నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు ఆసరాలా ఉపయోగపడే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధిలో వెనుకబడ్డ వ్యవసాయ కూలీలు పనికి ఆహార పథకం మీద ఆధారపడి జీవిస్తున్నారని.. పేదరికాన్ని మరింత పెంచాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర రూపంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగానికి చెందిన కూలీలు 80 శాతం ఉన్నారనే ఉద్దేశంతో వారందరికీ కూలీలు తగ్గించాలని 2004లో యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగబద్ధంగా చట్టాన్ని తెచ్చారంటే అది వామపక్షాలకే ఘనత అన్నారు. నాటి ప్రభుత్వం మద్దతు కోరిన వామపక్షాలను వ్యవసాయ కూలీలకు పనికి ఆహార పథకం కింద ఉపాధి కల్పించాలని నిబంధన పెట్టడంతో నేటి వరకు కూలీలు పనులకు వస్తుండడమే కారణమన్నారు. రాజ్యాంగబద్ధంగా అమలైన ఈ



చట్టాన్ని కేంద్ర నరేంద్ర మోడీ మోడీ ప్రభుత్వం తొలగించేందుకు చూస్తున్నారని ఆరోపించారు. ఇదే జరిగితే దేశంలోని కోట్లాది కూలీలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కూలీల వైపు పోరాటం చేయడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారన్నారని.. ప్రతి కూలీకి విడివిడిగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని ప్రభుత్వ పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం తొలగించడం సరైనది కాదని తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. .

ఈ కార్యక్రమంలో మండల తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు వెంకటేష్, గోపాల్, శ్రీను, చంద్రశేఖర్, చెన్నయ్య, యాదయ్య, బాబయ్య, కృష్ణ, కుమారు, యాదమ్మ, వసంత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు భరించలేక మహిళ పరారు,,,,

శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట మండలం గోమారం గ్రామానికి చెందిన బ్యాగరి రేణుక (28)భర్త బేకర్ స్వామి,భర్త వేధింపులు భరించలేక ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది మహిళా,ఎస్సై మహిపాల్ రెడ్డి చెప్పిన వివరాల ప్రకారం గురువారం,గోమారం లో ఆమె కూతురు చందన చదువుతున్న స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ కి వెళ్లి తిరిగి మధ్యాహ్నం 3.30 గంటలకి ఆమె కూతురుకి ఇంటికి వెళ్తున్నన్ని చెప్పి స్కూల్ నుండి వెళ్లిందని సాయంత్రం 6.00 గంటలకి చందన స్కూల్ అయిపోయిన తరువాత ఇంటికి వెళ్లగా రేణుక కనిపించలేదని చుట్టూ పక్కలా వెతికిన ఆచూకీ



లేదని ఫిర్యాదు అందిందని అన్నారు,ఇంట్లో రేణుక భర్త వేధింపులు పడలేక ఇంట్లో నుండి వెళ్లిపోతున్నాట్టు ఒక ఉత్తరం రాసి ఉందని మనోహరాబాద్ గ్రామనికి చెందిన రేణుక తమ్ముడు అయినా గుర్రాల స్వామి తండ్రి తులసి రామ్ శివంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ మహిపాల్ రెడ్డి తెలిపారు,

## ఎస్సీ వర్గీకరణతో మాదిగల జీవితాల్లో వెలుగులు

కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగలకు బద్ద వ్యతిరేకులు

ఎస్సీ వర్గీకరణ లో మోడీ చొరవను కిషన్ రెడ్డి కృషిని మరవద్దు

ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న బిజెపి పార్టీకి మాదిగలు అండగా ఉండాలి

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయండి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

చేవెళ్ల మార్చి 16(ప్రజా జ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకోవడం ద్వారానే మాదిగల బతుకుల్లో నిండిపోయిన చీకటి తొలగిపోయి వెలుగు వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారు అన్నారు. మాదిగ మరియు ఉప కులాల పార్లమెంట్ స్థాయి సన్నాహక సదస్సును చేవెళ్ల మండల కేంద్రంలో కెజిఆర్ గార్డెన్ లో ఎంఎస్ పి మహాజన సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగాల్లో మాదిగలకు రావాల్సినంత అవకాశాలు రాలేకపోయాయని అన్నారు. డెబ్బై



ఏళ్ల ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు నూటికి తొంబై శాతం మాలలకే దక్కాయని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండే మాలలు రాజకీయంగా ముందు వరుసలో ఎదిగారని అన్నారు. కానీ మాదిగలను రాజకీయ పార్టీలు పట్టించుకోకుండా అన్యాయం చేశాయని అన్నారు. ఈ నేపథ్యంలో ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని గుర్తించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల కోసం హైదరాబాద్ సభకు వచ్చి ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగానే సుప్రీం కోర్టులో జరిగిన విచారణలో వర్గీకరణను బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం వాదనలు వినిపించారని అన్నారు. అలాగే కేంద్ర క్యాబినేట్ సెక్రటరి రాజీవ్ గోబా నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రధానమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు.అందువల్ల ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ



అంతిమ దశకు చేరుకుందని అన్నారు. ఈ చివరి దశకు రావడానికి కేంద్ర ప్రభుత్వానికి మాదిగ జాతికి మధ్య వారధిగా ఉంటూ ఎనలేని కృషి చేసిన వ్యక్తి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అని అన్నారు. కనుక మాదిగ బిడ్డలు బిజెపి అండగా ఉండి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు.ప్రధానమంత్రి మోడీ చొరవను, కిషన్ రెడ్డి కృషిని మాదిగ జాతి మరువద్దని అన్నారు. కేవలం మాదిగల ఓట్ల కోసమే కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. పది ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ మాదిగలను అణచివేసి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను మాదిగలు నమ్మొదని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట్లోనొల్ల నర్సింహ మాదిగ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రావు మాదిగ, ఎంఎస్ పి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మల్లికార్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గట్టుగళ్ళ ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ,ఎం ఎస్ ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్ మాదిగ, ఎం ఎస్ పి నాయకులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివ శంకర మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.రవి కుమార్ మాదిగ, శ్రీనివాస్ మహేందర్ ప్రవీణ్ చేవెళ్ల పార్లమెంట్ లోని వివిధ మండలాల గ్రామాల మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా ఇనుముల సతీష్



మంథని, మార్చి 16 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా కన్వీనర్ గా ఇనుముల సతీష్ మున్నూరు ను నియమిస్తున్నట్లు తెలంగాణా రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు మున్నూరు తెలిపారు. ఈమేరకు శుక్రవారం రాత్రి హైదరాబాద్ లోని కాచిగూడ లో గల తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యాలయంలో పలువురు కుల భాందవుల సమక్షంలో ఇనుముల సతీష్ కు నియామకపు లేఖను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గత 30 ఏండ్లుగా మంథని ప్రాంతంలో మున్నూరు కాపు సంఘం కోసం అనేక కార్యమాలను నిర్వహించి, మున్నూరు కాపు యువక మండలిలో చురుకుగా వ్యవహరించి కాపు కుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న సేవలను గుర్తించి ఇనుముల సతీష్ మున్నూరును పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం కన్వీనర్ గా నియమించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మున్నూరు కాపు సంఘాల ఏర్పాటుతో పాటు, 13 మండలాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తూ, వాటిని బలోపేతం చేస్తూ కుల సోదరుల ఐక్యతకు కృషి చేయాలని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మున్నూరు కాపు కార్పొరేషన్ ఫలాలను గ్రామీణ స్థాయిలో ఉన్న మున్నూరు కాపు రైతు సోదరులకు అందే విధంగా శ్రమించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు కు, ఇతర రాష్ట్ర కార్యవర్గానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో మొట్ట మొదటి సారిగా రాష్ట్ర అసెంబ్లీలో మున్నూరు కాపు కుల సోదరుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన మేరకు ఆతర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఈ అంశాన్ని చేర్చినప్పటి నుండి మొన్నటి క్యాబినెట్ ఆమోదం దాకా తీవ్రంగా కృషి చేసిన రాష్ట్ర ఐ.టి. శాఖా మంత్రివర్యులు, మంథని శాసన సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు కుల సోదరుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఇతర మంత్రివర్గ సభ్యులకు కూడా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు, కార్యదర్శి కొంతం సురేష్ బాబు , మహాసభ మ్యారేజ్ బ్యూరో కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్, కొరివి వేణుగోపాల్, అయిలి శ్రీనివాస్, మంగు ఆనంద్ కుమార్ , కందికట్ల భాస్కర్, కంచుకట్ల ప్రకాష్, అనాసి కృష్ణారావు , భాషెట్టి దయానంద్ , అనంతుల ప్రహ్లాద్, చలిమెల రమేష్ కుమార్ ,చలిమెల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ డిమాండ్ అనుగుణంగా మన నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టాస్క్ సెంటర్‌ను యువత వినియోగించుకొని తమ నైపుణ్యాలను పెంచుకోవాలి
- యువత లక్ష్యాల సాధనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం
- టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్









పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి -16: మన కెరియర్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మార్కెట్ డిమాండ్ ప్రకారం ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోనీ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాస్క్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులకు విద్యార్హతలతో పాటు ఇతర నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని, మార్కెట్ లో వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు ముందస్తుగా అందించి ఉద్యోగ నిర్వహణకు వారిని సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించామని, జూన్ మాసంలో కంపెనీలు ఉపాధి డ్రైవ్ చేపడతాయని, అంతకంటే ముందు ఒక బ్యాచ్ కు శిక్షణ అందించి వారిని సన్నద్ధం చేసేందుకు టాస్క్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, టాస్క్ సెంటర్ ద్వారా విద్యార్థులకు 110 కు పైగా వివిధ రకాల కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ అవకాశాలను యువత వినియోగించుకొని జీవితంలో ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మన జీవితంలో ఆశించిన లక్ష్యాన్ని సాధించేందుకు మన నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు అప్ డేట్ చేసుకోవాలని, నూతన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. యువత నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణ సహకారం అందిస్తామని, వారికి అవసరమైన గైడెన్స్, నైపుణ్య శిక్షణను టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుంద ని, ఉద్యోగం కోసమే కాకుండా చిన్న, చిన్న వ్యాపారాలు ప్రారంభించడం కోసం అవసరమైన గైడెన్స్ సైతం టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పోటీ ప్రపంచంలో మనం నిలదొక్కుకోవా లంటే మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని, ప్రపంచంలో వస్తున్న మార్పులకు సన్నద్ధం కావాలని, గతంలో కేవలం విద్యార్హతలతో మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ప్రస్తుతం విద్యార్హతలతో పాటు తప్పనిసరిగా నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 1500 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 300 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని, 500 మంది ఎంపిక ప్రక్రియలో ఉన్నారని, అవసరమైన శిక్షణను అందించేందుకు టాస్క్ సెంటర్ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. టాస్క్ సెంటర్ వద్ద అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టాస్క్ సెంటర్ ను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని, పెద్దపల్లి జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు సంపూర్ణ సహకారం అందజేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ, పోటీ ప్రపంచంతో సమాంతరంగా పెద్దపెల్లి యువత ఎదిగేందుకు విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి అవసరమని, దీనికోసం ప్రత్యేకంగా టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి, పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నైపుణ్యం గల అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, మార్కెట్ డిమాండ్ అనుగుణంగా అవసరమైన కోర్సులను పూర్తి చేసి ఉపాధి సాధన దిశగా యువత ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 12 టాస్క్ కేంద్రాలు ఉన్నాయని, 750 పైగా విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటివరకు 18,000 మంది ఫ్యాకల్టీ 9 లక్షల పైగా యువతకు టాస్క్ ద్వారా శిక్షణ అందించామని, 110 పైగా కోర్సులకు శిక్షణ అందిస్తామని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ అందించడంతోపాటు ప్రత్యేక ఉపాధి డ్రైవ్ లు, వినూత్న ఆలోచనలకు తోడ్పాటు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ ఏ.గంగా ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో భారీ కుట్ర

- సింగరేణితో కుమ్మక్కైన కొన్ని కార్మిక సంఘాలు - క్వార్టర్లను కూల్చి వేస్తే ఊరుకోం
- సీఎం దృష్టికి తీసుకెళ్తాం - హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్



గోదావరిఖని, మార్చి 16 (ప్రజా జ్యోతి) గోదావరిఖని అంగడి బజార్ నుంచి రోడ్డు వెడల్పు కార్యక్రమం లో భారీ కుట్ర దాగి ఉందని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం రెండువైపులా కాకుండా ఒక వైపు చేపట్టడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భాస్కర్ రావు భవన్ ఉందని ఒకవైపు చేయడం సరికాదన్నారు. అభివృద్ధిని తాము వ్యతిరేకించబోమని, ఈ క్రమంలో కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని రియాజ్ హెచ్చరించారు. రోడ్డు వెడల్పు పేరుతో సింగరేణి క్వార్టర్లను కూల్చివేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడానికి యాజమాన్యం యోచిస్తుందని ఈ విషయం లో కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కయ్యాయని విమర్శించారు. ఒకవైపు 40 ఫీట్లు కాకుండా ఇరువైపులా 10 ఫీట్ల రోడ్డు సరిపోతుందన్నారు. 15రోజులలో క్వార్టర్లను ఖాళీ చేయాలని నోటీసు ఇవ్వడం సరికాదన్నారు. భాస్కర్ రావు భవన్ ఉందనే సాకుతో అంగడి బజార్ బజార్ స్కూల్ నుంచి రోడ్డు వేయడం ఎంతవరకు సమంజసం అని రియాజ్ ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యానికి గాని కార్పొరేషన్ కు గాని చిత్తశుద్ధి ఉంటే ఆర్ సి ఓ ఏ క్లబ్ తీన్ రాస్తా నుంచి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు వెడల్పు పై తాము బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రోడ్డు వెడల్పు పేరుతో 72 కార్మిక కుటుంబాలకు అన్యాయం చేయాలని చూస్తే తాము ఊరుకునేది లేదని తీవ్రంగా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా యాజమాన్యం గాని కార్పొరేషన్ గాని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తాము ప్రజాస్వామ్యయుతంగా ఆందోళనలను చేపడతామని ,అవసరమైతే కార్మిక కుటుంబాలను తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ రోడ్డు వెడల్పు కార్యక్రమానికి చట్టబద్ధత ఉందా అని హెచ్ ఎం ఎస్ నాయకులు తోట వేణు ప్రశ్నించారు. ఇప్పటికే బొందల గడ్డ అయిన ఈ ప్రాంతాన్ని నామరూపాలు లేకుండా చేయాలని దురాలోచనతో పాలకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఇక్కడి నుంచి చాలామంది ప్రజలు వలస వెళ్లారని ఇప్పుడు అకస్మాత్తుగా అభివృద్ధి పేరుతో కార్మిక కుటుంబాలకు అన్యాయం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.

## ఆరు నెలల్లో యావర్ రోడ్డును 100 ఫీట్లు విస్తరిస్తాం

- త్రాగునీటి సరఫరా వేళలు ప్రజలకు తెలియజేయాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల టౌన్, మార్చి 16 (ప్రజాజ్యోతి): జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు. 1994 ఎన్నికల కన్నా ముందు అందరిని ఒప్పించి ఎటువంటి పరిహారం చెల్లించకుండ పరస్పర ఒప్పందంతో 40 ఫీట్ల యావర్ రోడ్డును 60 ఫీట్లకు విస్తరించామని గుర్తు చేశారు. 2014 తర్వాత 60 ఫీట్ల రోడ్డును 100 ఫీట్లు విస్తరించాలని తీర్మానం చేసినా ప్రభుత్వం ఆమోదం తెలిపేందుకు ఐదేళ్లు నాన్చిందన్నారు. రోడ్డు విస్తరణకు ఆమోదం తెలిపిన తర్వాత విస్తరణ కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితమైందని అన్నారు. రోడ్డు విస్తరణలో చెల్లించాల్సిన పరిహారం చెల్లించకపోవడంతో విస్తరణ పనులు మూలన పడ్డాయని తెలిపారు. యాపర్ రోడ్డు విస్తరణలో ఎంత మొత్తం పరిహారం చెల్లించాల్సి వస్తుందో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అంచనాలు రూపొందించారని అన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు అవసరమైతే రూ.100 కోట్లయినా కేటాయిస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోపు ఆరు నెలల్లో యావర్ రోడ్డు 100 ఫీట్ల విస్తరణ చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ పదవి కాలం మరో ఏడాది ఉన్నదని పదవి కాలం ముగిసేలోపు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 100 కోట్ల నిధులు కేటాయింప చేస్తామన్నారు. జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పదవి బలహీనవర్గాల మహిళకు కేటాయించిన స్థానాన్ని సంవత్సరకాలం నుండి భర్తీ చేయకుండ చట్టం లొసుగు నెపంలో రాజ్యాంగ బద్దంగా బలహీన వర్గాల మహిళకు కేటాయించబడిన చైర్పర్సన్ పదవి స్థానాన్ని ఇతర వర్గాలకు కేటాయించి మహిళల పట్ల వివక్ష చూపారన్నారు. ఏడాది కాలంగా మున్సిపల్ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. పాలనను గాడిలో పెట్టాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి పై ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల మున్సిపాలిటీ ప్రత్యేకత గుర్తింపు పొందిందని త్రాగునీటి సమస్య తలెత్తకుండ ప్రతి రోజు త్రాగునీరు సరఫరా చేశామన్నారు. వేసవి కాలం దృష్టా నిత్యం త్రాగు నీరు సరఫరా సమయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వార్డుల వారీగా త్రాగునీటి సరఫరా వేళలు వెల్లడించాలన్నారు. త్రాగునీరు సరఫరాలో అంతరాయం లేకుండ ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ పాలక మండలి మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలు పరిష్కరించాలని జీవన్ రెడ్డి సూచించారు.

## కవిత అరెస్టుపై ఖనిలో బీఆర్ఎస్ నిరసన



గోదావరిఖని, మార్చి 16 (ప్రజా జ్యోతి) ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు పై బి ఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలిపారు. నల్ల జెండాలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కొరుకాంటి చందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ని లేకుండా చేయాలని కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కవితను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా ,రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రశ్నించే వారిని ఇబ్బందులకు గురి చేస్తోందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అరెస్టు చేసిన కవితను బే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పెంట రాజేష్ ,కల్వచర్ల కృష్ణ వేణీ, జనగామ కవిత సరోజినీ, కన్నూరి సతీశ్ కుమార్ ,నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, బోడ్డు రవీందర్, బోడ్డుపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి, జహిద్ పాషా , చల్లగురుగుల మొగిళి, పిల్లి రమేష్, మెతుకు దేవరాజ్ , చల్లా రవీందర్ రెడ్డి, ఆడప శ్రీనివాస్, అచ్చే వేణు ,అందె సదానందం, మాదాసు రామమూర్తి, తోకల రమేష్, జడ్సన్, బుర్ర శంకర్ గౌడ్, జక్కుల తిరుపతి, నిజామ్మోద్దీన్ ,మహంకాళీ అంజయ్య పాల్గొన్నారు

## పాత పద్మ జడ్పీటీసీ పదవికి వెంటనే రాజీనామా చేయాలి

బీరుపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ జడ్పీటిసిగా పాత పద్మరమేష్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ఉన్నత పదవులు పొంది శనివారం రోజున నిజామాబాద్ ఎంపీ అరవింద్ సమక్షంలో బీజేపీలో చేరడంతో బీరుపూర్ మండల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు. జడ్పీటిసికి వెంటనే రాజీనామా చేసి నిరూపించుకోవాలని హితువు పలికారు. 5 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నుండి వివిధ రకాలుగా లబ్దిపొంది తీరా సమయంలో పార్టీని మోసం చేసి బీజేపీలో చేరడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ మసర్తి రమేష్, గుడిసె జితేందర్ యాదవ్, చేరుపూరి శు భాష్, రంగు లక్ష్మణ్, ఆడెపు తిరుపతి, తదితరులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పోషణ పక్షం-ఆరోగ్య లక్ష్యం



కొడిమ్యాల, మార్చి16, (ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బాలింతలు, గర్భిణి మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలని, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన పోషకాలు లభిస్తాయని తద్వారా పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకి విద్యా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, పోషకాహారం వల్ల పిల్లల మానసిక, శారీరక అభివృద్ధి ఎలా వృద్ధి చెందుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అర్చన, రాంబాయి, సుజాత, జమునాభి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు



బీరుపూర్, మార్చి 16 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ బట్టపల్లి మాజీ సర్పంచు ఆరే లక్ష్మీ ప్రేమ్ నందు మాజీ ఉప సర్పంచులు బీరుపూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ వార్డ్ మెంబర్లు సుమారు 40 మంది ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు మండలాలకు చెందిన కాంగ్రెస్ నేతలు వారి వెంట ఉన్నారు.

## ప్లాస్టిక్ క్రయ, విక్రయాల పై కార్పోరేషన్ కమిషనర్ తనిఖీలు




గోదావరిఖని, మార్చి 16 (ప్రజా జ్యోతి) నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల క్రయ, విక్రయాల పై రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సి. హెచ్. శ్రీకాంత్ కొరడా ఝులిపించారు. శనివారం గోదావరిఖని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 50 కిలోల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఆయా దుకాణాల నిర్వాహకుల నుండి రూ.9000లు జరిమానా గా వసూలు చేశారు. ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తోపాటు నగర పాలక సంస్థ సానిటరీ సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవికాలంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



సుల్తానాబాద్ మార్చ్ 16( ప్రజా జ్యోతి) రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అశోక్ నగర్ సమీపంలో ఉన్న త్రాగునీటి బావిని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గట్టెపల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి నిత్యం నీటి సరఫరా స్థానిక భావి కి జరుగుతుందని రానున్న వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా మంచి నీరును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు సిబ్బంది మంచినీటి క్లోరినేషన్ రోజు చేయాలనీ ఆదేశించారు ఎక్కడ లీకేజీలు ఉన్న సత్వరమే స్పందించి వాటిని పరిష్కరిస్తున్నామని వేసవికాలంలో ఎవరు ఇబ్బందులు పడవద్దనే సంకల్పంతోనే నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ రాజకీయ కుట్రలో భాగమేనని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్



హరిప్రియ నాయక్ ఆరోపించారు. శనివారం ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు పట్టణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ కేవలం రాజకీయ కక్షతోనే లోక్ సభ ఎన్నికల ముందు రాజకీయ సీరియల్ ను తలపించేలా అన్యాయంగా అక్రమంగా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ లో ఉండగానే ఎమ్మెల్సీ కవితను ఈడి అరెస్ట్ చేసిందని అగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని రోజులు విచారణ పేరుతో అయోమయానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడి లోక్ సభ ఎన్నికల ముందు అకారణంగా అరెస్టు చేయడం రాజకీయ కక్షలు కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేయడమేనని దుయ్యబట్టారు. మోడీ దర్యాప్తు సంస్థలుగా ఉన్న ఈడి, సిబిఐలను బిజెపి ప్రభుత్వం నడుపుతుందా లేక అవి స్వతంత్ర సంస్థలా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును న్యాయపరంగా ఎదుర్కొంటామని దీనిని యావత్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం పూర్తిగా వ్యతిరేకిస్తుందని



తెలియజేశారు. అనంతరం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మాట్లాడుతూ తమది పోరాడే గుణమున్న పార్టీ అని ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే ఉద్యమం నుంచి అని గుర్తు చేశారు. దాదాపు సంవత్సరాల కాలంగా ఈడి దర్యాప్తుల పేరుతో కనీసం ఒక మహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కవితను వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టులో పిటిషన్ విచారణను ఈడీ పట్టించుకోదా అని ప్రశ్నించారు. తీర్పు వచ్చేదాకా ఇలాంటి చర్యలు ఉండవని ఈడి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడకు ముందుగా మోడీ దర్యాప్తు సంస్థలుగా ఉన్న ఈడీ, సీబీఐ వస్తాయని ఆ తర్వాత మోడీ వస్తాడని ఆరోపించారు. ముందుగా పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు 11వ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, సిలివేరి అనిత, కడగంచి పద్మ, వాంకుడోత్ తార, మండల అధ్యక్షుడు శీలం రమేష్, ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, పట్టణ మహిళా నాయకులు కొక్కు సరిత, గంగ్రాతిచంద్రావతి, తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రవల్లి కృష్ణయ్య, పడాల కృష్ణారావు, లాల్ సింగ్, జబ్బార్, గిన్నారపు, రాజేష్, రాచపల్లి శ్రీను, వంగ సునీల్, కడగంచి వీరస్వామి, మున్నాఫ్, సిహెచ్ రమేష్, రాజు, సర్దార్, హరి ప్రసాద్, చాంద్ పాషా, సనా రాజేష్, పాలడుగు రాజశేఖర్, బానోత్ స్వామి నాయక్, నెమలి నిఖిల్, తుంగపల్లి మహేష్, కుక్క రాము, ఈదుల ముత్తయ్య, లలిత్ పాసి, స్వామి, విక్కీ, మామిడి, శివ, మహేష్ (చిన్నారి), ఇంతియాజ్, సాతాల హరికృష్ణ, చీమల సత్యనారాయణ, లక్ష్మీ నరసయ్య, మునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

బూర్గంపహాడ్, మార్చి 16, ప్రజాజ్యోతి: ప్రాథమికోన్నత పాఠశాల సోంపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నికలు శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా శ్రీమతి తోకల అనిత ని ప్రతి తరగతి నుండి ముగ్గురు విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాల వరకు ఉంటుంది అని పాఠశాలలో



మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య పనులు, విద్యుత్ మరమ్మత్తులు, త్రాగునీటి సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, యూనిఫామ్ కుట్టించడం ,విద్యార్థుల హాజరు శాతం పెంచుట మొదలైన పనులను ఈ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతాయని ఈ కమిటీ కి కన్వీనర్ గా పాఠశాల హెడ్మాస్టర్ మోహన్ వ్యవహరిస్తారు అని తెలియజేసినారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ముఖ్య అతిథులుగా పండగ రాములు , గాదె నర్సిరెడ్డి, భాగి వెంకట్రావు, నస్కూరి లక్ష్మీనారాయణ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సైదులు , రవి తిరుపతమ్మ పాల్గొన్నారు.

## పొంగులేటి యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

మణుగూరు రూరల్ , మార్చి 16, ప్రజాజ్యోతి: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షకు సిద్ధం అయిన 134 మంది విద్యార్థులకు మణుగూరు పొంగులేటి యువసేన అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సీఐ సతీష్ కుమార్ చేతుల మీదుగా పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ... జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది అని అలాంటి దశలో తల్లిదండ్రుల మాటలు వింటూ ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆటలకు, పరీక్షలకు గెలుపు, ఓటములు ఫెయిల్, పాస్ అనేవి సహజమని అవి ప్రామాణికంగా తీసుకుని ఆ ఫలితాలు పునరావృతం కాకుండా చూసుకోవాలి తప్ప భావోద్వేగాలకు లోనై అఘాయిత్యాలకు పాల్పడటం, ఇంటి నుంచి వెళ్లిపోవడం వంటివి చేయరాదన్నారు. జీవితంలో అన్నీ ఆనందాలు సమయానికి అవే వస్తాయని తెలిపిన ఆయన వాటి కోసం ఉన్నతంగా ఎదగాలంటే చదువుతో పాటు గెలుపు ఓటములను సమానంగా తీసుకు నే పద్ధతిని అలవరచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, శివ, సీనియర్ నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, పెనుగొండ సాంబ శివరావు, యువసేన ప్రతినిధులు కరణ్ కర్, కిరణ్, తిప్ప శ్రీను, అఖిల్, అనిల్ రెడ్డి, ప్రీతమ్, వహీద్, రామయ్య, రామ్ సాయి, రవి కుమార్ తదితరులు ఉన్నారు.

## పాలేరు నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, మార్చి 16 ప్రజా జ్యోతి. పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపలు చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో రూ. 28.80 లక్షలతో చేపట్టే (6) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో రూ. 57.80 లక్షలతో చేపట్టే (8) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం వద్ద రూ 20 కోట్ల వ్యయంతో చేపట్టే రాజేశ్వరపురం- చెన్నారం-పోలారం- జక్కేపల్లి ఆర్ అండ్ బి రహదారి విస్తరణ, పటిష్ట పరుచు పనులకు, చెరువుమాధారం గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టే (4) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం వద్ద రూ. 1 కోటి వ్యయంతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు ప్రారంభించిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు రాబోయే 2 నెలల్లో, వేసవిలోగా పూర్తి చేయాలన్నారు. అభయహస్తం ద్వారా ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 గ్యారంటీలు అమలుచేశామన్నారు. ఎన్నికల కోడ్ వల్ల 6వ గ్యారంటీ అమలు కాలేదని, కోడ్ తర్వాత ఆ హామీని పేదవాడి ఇంటికి చేరుస్తామని అన్నారు.



ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే 2 హామీలు అమలు చేసినట్లు ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు, గడచిన 98 రోజుల్లో 29 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత ప్రయాణాలు చేసినట్లు ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతగా స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షల చొప్పున అందజేయనున్నట్లు, రెండో విడతలో స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఇంకనూ రావాల్సిన వారందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 75 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామకాలు చేసినట్లు ఆయన తెలిపారు. టీఎస్ పిఎస్సి ని ప్రక్షాళన చేసి, గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్లు ఆయన అన్నారు. మెగా డిఎస్సి ప్రకటించి, 11062 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో ఒక్క మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్రాగునీరు, సాగునీరు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ విద్రోహ చర్యలకు పాల్పడవద్దు

### పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కవాతులో ఎస్సై గజ్జెల నరేష్.

ముదిగొండ మార్చి 16(ప్రజా జ్యోతి) ప్రజలెవరు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడవద్దని ముదిగొండ ఎస్సై గజ్జెల నరేష్ అన్నారు. ముదిగొండ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గంధసిరి,కమలాపురం, అయ్యగారిపల్లి గ్రామాల్లో స్థానిక పోలీస్



సిబ్బందితోపాటు,కేంద్ర భద్రతా బలగాలతో శనివారం పోలీస్ ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ జి నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు,రాజకీయ నాయకులు తమ ఓటును సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసులు వల్ల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని చిన్నభిన్నమవుతాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించొద్దన్నారు. అరాచకాలు,అలజడలు చేయరాదని ఆయన యువతకు సూచించారు. గ్రామాలను శాంతియుతంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన,అపరిచితులు సంచరించిన తమకు సమాచారం అందజేసి సహకరించాలని ఎస్సై నరేష్ కోరారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ వి పి గౌతం

ఖమ్మం ప్రతినిధి మార్చి 16 ప్రజా జ్యోతి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలుచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో శనివారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు, రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తుల ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ వ్రాతలు తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. విగ్రహాలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉన్నంత వరకు వస్త్రంతో కప్పివుంచడం చేయాలన్నారు. కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పక్షాల ఫోటోలు ఉన్న వాటిని తొలగించడం, ప్రభుత్వ వెబ్ సైట్లలో, క్యాలండర్లపై రాజకీయ పక్షాల ఫోటోలు తొలగించడం చేయాలన్నారు.



## కాంగ్రెస్ పథకాలే మహిళలకు , అన్ని వర్గాల పేదల అభివృద్ధికి నిదర్శనం..

### పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు...

బూర్గంపహాడ్, మార్చి16, ప్రజాజ్యోతి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని మహిళలకు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిదర్శనమని అని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు తాసిల్దార్ ముజాహిద్ అధ్యక్షతన శనివారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మి రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నాలుగు అమలు చేశామన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న



రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారన్నారు. జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి శంకర్ ఆర్ ఐ లు ముత్తయ్య, నరసింహారావు కాంగ్రెస్ నాయకులు లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, క్రాంతి రెడ్డి , మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది భజన సతీష్ కైపు శ్రీనివాస్ రెడ్డి , మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి , యువజన నాయకులు భజన ప్రసాద్, మంద నాగరాజు ,చిప్ప రాజు ,దాసరి సాంబ, అశోక్ రెడ్డి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే కార్మికులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

ఖమ్మం ప్రతినిధి మార్చి 16 ప్రజా జ్యోతి వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే కార్మికులకు ఏకరూప దుస్తులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. రూ. 55 లక్షల విలువ చేసే ఏకరూప దుస్తులను హమాలీ, దడవాయి, రెల్లాడు,





స్వీపర్లు, చాటావాల మొదలగు కార్మిక సంఘాలకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ. 100 కోట్ల వ్యయంతో ఆధునిక మార్కెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు, ఎగుమతి, దిగుమతి శాఖల బాధ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మార్చి 16 ప్రజా జ్యోతి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు



అధ్యక్షురాలిగా, హెచ్ఎం మెంబర్ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. గ్రామంలో రెండు, మూడు సంఘాలు ఉంటే పాఠశాలకు సమీపంలోని సంఘానికి తొలుత అవకాశం ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు. కమిటీ పేరిట బ్యాంక్ ఖాతా తెరవాలని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఏం కావాలో నివేదికను రూపొందించుకొని, వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో సరిపోను వెలుతురు వుండేలా ఎల్ఇడి లైట్లు, మంచి గాలి వచ్చే విధంగా కంపెనీ ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు మళ్ళీ తిరిగి స్కూల్ కు వచ్చే సమయానికి మొత్తం మార్పు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిఫాం కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాలను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని సూచించారు. ఇక తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను జూన్ 10వ తేదీలోగా అమ్మ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పరిషత్ సిఇఓ వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా నియోజకవర్గంలో ఎస్ డి ఎఫ్ ఫండ్ నుండి ప్రతి మసీదుకు ఒక లక్ష చొప్పున కేటాయించిను మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి మార్చి 16 ప్రజా జ్యోతి. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నియోజవర్గంలో ఉన్న మసీదులకు ఒక లక్ష రూపాయలు చొప్పున ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తన ఎస్ డి ఎఫ్ ఫండ్ కింద కేటాయించారు. ఈ సంతోష సందర్భంలో గౌరవ మంత్రివర్యులు కు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఖమ్మం నియోజకవర్గ




ముస్లిం ప్రజలు పెద్దలు కాంగ్రెస్ నాయకులు మైనార్టీ డిపార్ట్మెంట్ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత చోటా బాబు ఖమ్మం జిల్లా మైనార్టీ చైర్మన్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు ముస్తఫా ఖాదర్ బాబా ముక్రం ఫరీద్ ఖాద్రి అబ్దుల్ రెహమాన్ సుజా యువ నాయకులు పాల్గొన్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రివర్యులు మైనార్టీలకుపెద్దపీట వేయాలని అందరికీ సంక్షేమ పథకాలు అందాలని ముస్లింల అభివృద్ధికి తోడ్పడాలని అల్లా దయవల్ల మీరందరూ బాగుండాలని, ఆ మైనార్టీలు కూడా బాగుండాలని కోరుకుంటున్నాం ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వానికి, మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని వారు అన్నారు.

## ఎస్.ఎస్.సి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నుల పంపిణీ

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 16 (ప్రజా జ్యోతి): లైన్స్ క్లబ్ ఆఫ్ మఖ్తల్ భీమా అధ్యక్షులు లైన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షతన మరియు లైన్ డివి చారి ప్రోగ్రాం చైర్మన్ సహకారంతో శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక శాంతినికేతన్ ఉన్నత పాఠశాల నందు రాయబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్ పెన్నులు పెన్సిల్ రబ్బర్ ఎరేజర్ పౌచ్ మొదలగు వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ రోహిణి చారి సరస్వతి



మాతకు పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్ పర్సన్ రమేష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివిన విషయాలను పరీక్షల్లో నిర్భయంగా రాయాలని అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆశిస్తున్న ఫలితాలు తీసుకురావాలని తెలియజేశారు 10వ తరగతి అత్యుత్తమ ఫలితాలు పొందిన ప్రథమ ద్వితీయ విద్యార్థులకు లైన్ అనుగొండ శ్రీనివాస్ వెండి పథకాలను అందజేస్తారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ లయన్ సభ్యులు బి.చంద్రకాంత్ గౌడ్, టి.నాగరాజు రీజన్ సెక్రెటరీ కోశాధికారి డివి చారి,జి.శరణప్ప,ఎండి సాదిక్, రవికుమార్ గౌడ్,కరస్పాండెంట్ రోహిణి చారి, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, అమ్రేష్,ఇంద్ర, మేడం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో బట్టల దుకాణం దగ్ధం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 16 (ప్రజా జ్యోతి): శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో వస్త్ర దుకాణంలో భారీ మంటలు చెలరేగి బట్టల దుకాణం పూర్తిగా దగ్ధమైన ఘటన మఖ్తల్ పట్టణంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని అభి మెన్స్ వేర్ బట్టల దుకాణంలో శనివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తూ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక సారిగా భారీ మంటలు చెలరేగి వస్త్ర దుకాణం పూర్తిగా



దగ్ధమైంది. అంతకుముందు అభి మెన్స్ వేర్ బట్టల దుకాణం నుండి కొద్దిపాటి పొగతో కూడిన మంటలు వస్తున్నాయి చూసిన స్థానికులు బట్టల దుకాణం యజమానికి ఫోన్ చేసి తెలియజేయడంతో యజమాని రాజారెడ్డి తన మిత్రులతో కలిసి షాపు వద్దకు చేరుకునే లోపే దట్టమైన పొగతో కూడిన మంటలు ఎగసిపడుతుండడంతో స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే దట్టమైన పొగ మంటలు చెలరేగి బట్టల దుకాణంలో ఉన్న బట్టలు ఫర్నిచర్ పూర్తిగా అగ్నికి ఆహుతి కావడంతో ఇట్టి అగ్ని ప్రమాదంలో దాదాపు పది నుండి 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బట్టల దుకాణం యజమాని తెలిపారు.

## భారీ మెజారిటీతో 'కాసాని జ్ఞానేశ్వర్' గెలుపు ఖాయం

మౌలాలి,మార్చి 16, (ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడు కాసాని జ్ఞానే శ్వర్ ముదిరాజ్ ను శనివారం ముదిరాజ్ కులబంధువులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ



సంఘం గ్రేటర్ హైదరా బాద్ అధ్యక్షుడు తోట సురేందర్ ముదిరాజ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మల్కాజిగిరి నియో జక వర్గం అధ్యక్షుడు ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ కలిసి అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..ముదిరాజ్ ముద్దు బిడ్డ, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు బీఆర్ ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజక వ ర్గం నుంచి పోటీ చేసే అవ కాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. భారీ మెజారిటీతో 'కాసాని జ్ఞానేశ్వర్' గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముదిరాజ్ కులానికి ఎంపీ టిక్కెట్ కేటాయించినందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం పరి ధిలోని ముదిరాజ్ లు అందరూ ఏకమై రాజకీ యాలకతీతంగా 'కాసాని జ్ఞానేశ్వర్' కు మద్దతు పలికి ఆయనను భారీ మెజారిటీ తో గెలిపించు కొని ను పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## మల్కాజిగిరి డివిజన్ లో అభివృద్ధి పనులు ప్రారంభం

మల్కాజిగిరి,మార్చి 16, (ప్రజాజ్యోతి): మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శనివారం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి. శివపు రి కాలనీ, ఆర్ కే నగర్ లలో 25 లక్షల రూపా యల వ్యయంతో ఆర్ కె నగర్ లో ఇండోర్ స్టేడి యం వద్ద వర్షపు నీరు ఆగుతున్న రోడ్ రిపేర్, శివపురి కాలనీలో పంచమి



హొటల్ పక్కన నాలా పైన కల్వర్ట్ నిర్మాణ పనులకు డివిజన్ కార్పొ రేటర్ శ్రవణ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ పను లు త్వరితగతిన పూర్తి చేయ్యాలని అధికారుల ను ఆదేశించారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్య త ప్రమాణాలు పాటించ డం తప్పని సరి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు లక్ష్మి, కృష్ణ, ఉపేందర్, శ్యామ్, రవి, సుబ్బారావు, చైత న్య, బీజేపీ నాయకులు శ్రీకాంత్, లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉపఎన్నిక.. చాలా కాస్ట్లీ గురు..!!

### పదవి కొనుగోలు కొసం పంపకాలకు తెరలేపిన రాజకీయ నిరుద్యోగులు..



- ఎమ్మెల్సీ ఓటర్లకు తాయులాలు సిద్ధం
- కౌన్సిలర్లకు ఐదు లక్షలు.. ఎంపిటిసి లకు మూడు లక్షలు
- ఏకంగా తీర్మానమే.. చేసుకున్న ఓక మున్సిపాలిటీ కౌన్సిలర్ల బృందం..

**మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉపఎన్నిక చాలా కాస్లి అనే చెప్పవచ్చు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక కొంత కాలంగా ఎదురుచూస్తున్న రాజకీయ నిరుద్యోగులకు చాలా కాస్టి అనే చెప్పవచ్చు. ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థులు ప్రత్యర్థులుగా తలపడుతూ ఉండటంతో ఈ ఉపఎన్నిక కాస్ట్లీగా మారింది. ఓటర్లు ఇదే అధనుగా అందిన కాడికి తీసుకుందామని ఆలోచనలో ఉన్నారు. తమ పదవి కాలంలో ఏం సంపాదించుకోలేదని ఈ ఉపఎన్నిక ద్వారానైనా కాస్తో కూస్తో వెనుకేసుకుందామనే వాళ్లు చాలామందే ఉన్నారు.**

మహబూబ్ నగర్ మార్చి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ కోటా నుండి శాసనమండలి కి జరుగనున్న ఊప ఎన్నిక ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి : మొత్తం 1439 ఓటర్లలో ఎంపి లు 2, ఎమ్మెల్యేలు 14, ఎమ్మెల్సీ లు 3.. ఎంపిటిసి లు 888 జెడ్పీటీసీ లు 83, కౌన్సిలర్ లు 449 మంది ఉన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు ఎలాగైనా ఈ ఉప ఎన్నికల్లో గెలుపొందాలనే లక్ష్యంతో పావులు కదుపుతుండగా ఒక్కో ఓటు ఒక్కో రేటు పలుకుతుంది. కౌన్సిలర్లకు ఐదు నుంచి ఆరు లక్షలు, ఎంపీటీసీలకు ముడు నుంచి నాలుగు లక్షల వరకు జడ్పిటిసిలకు ఐదు నుంచి ఏడు లక్షల వరకు డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఏదేమైనా 1439 ఓటర్లకు గాను తమ పార్టీకి అనుకూలంగా, తమకు ఓటు వేసే వారికే పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు సైతం వారు లెక్కలు కడుతున్నారు. వేరసి ఒక్కో అభ్యర్థి 30 నుంచి 40 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు ఓటర్లు తమ ఓటు విలువ పెంచితే ఆ లెక్కలు మరింతగా పెరిగే అవకాశం లేకపోలేదు. జిల్లా కేంద్రం నడిబొడ్డున రెండు మూడు రోజులు బసచేసి మరీ ఓ అభ్యర్థి పంపకాల మంతనాలు జరిపారు. తమ సంఖ్యా బలం ఎక్కువగా ఉండటంతో మరో అభ్యర్థి క్యాంపు రాజకీయాల కోసం పావులు కదుపుతున్నారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుదర్శన్ గౌడ్ బరిలో ఉన్నారు. వీరిలో ప్రధానంగా నవీన్ కుమార్ రెడ్డి జీవన్ రెడ్డిల మధ్యనే ఓటర్ల కొనుగోలు వ్యవహారం సాగుతుందనేది అందరు అనుకుంటున్న మాట కాగా ఉమ్మడి జిల్లాలోని ఓ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు అయితే ఐదు లక్షలకు తమ ఓటు హక్కును వినియోగించుకావాలని తీర్మానం సైతం చేయటం గమనార్హం.

## కేసుల పేరిట కవితకు వేధింపులు

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### బిజెపిలో చేరితే కేసులు ఉండవన్న బీఆర్ఎస్.. షాద్ నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ధర్నా

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరుల అరెస్ట్ - పోలీస్ స్టేషన్ కు తరలింపు

నందిగామ, మార్చి 16(ప్రజాజ్యోతి): కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఈడీ, పోలీసు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తుందని, ఎమ్మెల్సీ కవితను అప్రజాస్వామిక పద్ధతిలో అరెస్టు చేయడం సమంజసం కాదని షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నేత వై. అంజయ్య యాదవ్ విమర్శించారు. శనివారం షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని చౌరస్తాలో ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ఆందోళన చేపట్టారు. స్థానిక చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించగా పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా 53 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు సొంత పుచ్చికత్తుపై వారినీ విడుదల చేశామనీ స్థానిక సీఐ ప్రతాప్ లింగం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజా విలువలను కాపాడేందుకు రాజ్యాంగం రూపొందించబడిందని అందరికీ సమ న్యాయం అందాలని చట్టాలు చెబుతున్నా ఇలాంటి పరిస్థితుల్లో పౌరుల ప్రాథమిక హక్కులు కూడా కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత విషయంలో నిబంధనలు పాటించని ఈడి సంస్థ కేసుల పేరిట అరెస్టు చేసి పథకం ప్రకారం ఢిల్లీకి తీసుకుపోవడం సమంజసం కాదన్నారు. సుప్రీంకోర్టు సూచనలను కూడా పక్కనపెట్టి కవితను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కేసులు నమోదు చేస్తే విచారణ జరుపుకోవచ్చని ఇందులో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కాకపోతే ప్రభుత్వ నిబంధనలు కవిత అరెస్టు వ్యవహారంలో పాటించకపోవడం మంచిది కాదన్నారు. బిజెపిలో చేరితే ఎలాంటి అరెస్టులు ఉ



ండబోవని ఇతర పార్టీలలో ఉంటే మాత్రం ఈడి పోలీసు వ్యవస్థలను వాడుకొని తప్పుడు పద్ధతుల్లో వేధిస్తున్నారని ఇందులో భాగంగానే కవితను అరెస్టు పేరిట వేధించారని అంజయ్య అన్నారు. న్యాయం జరిగే వరకూ బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం

### లోక్ అదాలత్ కు వచ్చిన జిల్లా కోర్టు పరిధిలో 51820/ వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి16: రాజీమార్గమే రాజ మార్గమని, రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా



పరిష్కరించుకోవచ్చని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు.శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్,జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయ వాదులు కలిసి లోక్ అదాలత్ కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ...ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు.కాగా శనివారం నాటి లోక్ అదాలత్ లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 51820 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల (కోస్గి, నారాయణపేట) పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా రాజీ అయిన వ్యక్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొక్కను అందజేసి అభినందించారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ.86 లక్షల 14 వేల 137 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు.జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ..లోక్ అదాలత్ మంచి అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు.అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్

కడెం,మార్చి 16, (ప్రజా జ్యోతి): రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కడెం మండలంలోని లింగాపూర్ గ్రా మంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాండ్వాపూ ర్ కడెం గోదాం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే మద్దిపడగా గ్రామంలో పశువు ల ఆసుపత్రికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మల మల్లే ష్, పిఎసిఎస్ చైర్మన్ రమేష్ రావు,పి రాజేశ్వర్ రెడ్డి,మల్లేష్, రాజు, రాజేశ్వర్, రాజన్న, వెంకటేష్, భూషణ్, వెంకన్న,భూమన్న,నర్సయ్య, నారాయణ, రాజేశ్వర్, అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల షెడ్యూల్ ను పక్కగా అమలు చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి16: భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటు కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని,దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు.దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న



వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు.ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ ఆపిల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్లు మయాంక్ మిత్తల్, అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ. ఓ. ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi